

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ఎదుట గురువారం రెండోరోజూ మోకాళ్లపై నిల్చొని నిరసన చేశారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేసిన ఏఎన్ఎంలకు పరీక్షలు రాసి సెలెక్ట్ కావాలని ప్రభుత్వ విధించిన షరతులు బేషరత్‌గా ఉపసంహరించుకోవాలన్నారు. యథావిధిగా కాంట్రాక్టు ఏఎన్ఎంలకు రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన అన్ని రకాల కాంట్రాక్ట్ ఏఎన్ఎం తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. నూతన నోటిఫికేషను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో వైద్యరంగంలోని అన్ని రకాల ఉద్యోగ కార్మికులు ఏర్పడి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సంగీత, మాధవి, సంపూర్ణ, శ్యామల, కళ్యాణి, జయ, రాధా, సరళ, మానెమ్మ, జానకి, స్వరూపం తదితరులు పాల్గొన్నారు.

తొలి జాబితాపై ఉత్కంఠ

- ఐదుగురు ఓకే చోటు
- ఆరుగురు పెండింగ్
- గజ్వేల్ కేసీఆర్.. సిద్దిపేట హరీశ్‌రావు
- దుబ్బాక కొత్త ప్రభాకర్‌రెడ్డి.. హుస్నాబాద్ సతీష్
- పటాన్‌చెరు గూడెం మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించేందుకు గులాబీ బాస్ ముహూర్తం ఖరారు చేశారు. 60 మంది అభ్యర్థుల్ని ప్రకటించేందుకు లీస్ట్ సిద్ధం చేశారు. నిజశ్రావణం 21న మంచి ముహూర్తం ఉన్నందున ఆ రోజున జాబితాను వెల్లడించనున్నారు. తొలి జాబితాపై బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు చోట్ల మాత్రమే అభ్యర్థుల్ని ప్రకటించే అవకావముంది. మరో ఆరు స్థానాల్లో ఆశావహులు అధికంగా ఉండడం, ఇతర పార్టీల నుంచి వచ్చే వాళ్లు ఉన్నందున రెండో దశలో ప్రకటించే అవకాశముందంటున్నారు. తొలి జాబితాలో పేర్లు లేకపోతే తమ పరిస్థితి ఏంటనే ఆందోళనలో సిట్టింగ్ ఎమ్మెల్యేలున్నారు. అధిష్టానం ఇచ్చిన పొలిటికల్ వ్యూహప్రతివ్యూహాలు, చేరికలు, గెలుపు గుర్రాల అన్వేషణ పూర్తి చేసిన సీఎం కేసీఆర్ అభ్యర్థులను ముందస్తుగనే ప్రకటించేందుకు సిద్ధమ్యారు. ఎన్నికలకు మూడు నెలల గడువే ఉండడంతో ఎన్నికల సమావేశాలు, బహిరంగ సభల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించడంలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థుల్ని ప్రకటించి ప్రజల్లోకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 అసెంబ్లీ స్థానాలకు ఇప్పటికే 9 చోట్ల బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలున్నారు. అందులో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుతో పాటు మరో ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. వారిలో పటాన్‌చెరు, మెదక్, నర్సాపూర్, హుస్నాబాద్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు రెండు సార్లు గెలిచారు. వీరంతా హట్రిక్ విజయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇక జహీరాబాద్, అందోల్ ఎమ్మెల్యేలు ఒక్క సారే గెలిచారు. వీరంతా కూడా మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆశిస్తున్నారు. సీఎం కేసీఆర్ వీరిలో ఎవరికి ఛాన్స్ ఇస్తారో...? ఎవర్ని పక్కన బెడతారో..? మొత్తం అభ్యర్థుల్ని ప్రకటిస్తే తప్ప అంతుచిక్కని పరిస్థితి ఉంది. తొలి జాబితాలో మాత్రం ఐదు పేర్లు మాత్రమే ఉండొచ్చు అంటున్నారు.





తొలి జాబితాలో వీరే

ఈ నెల 21న తొలి జాబితా ప్రకటిస్తే అందులో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి కేవలం నలుగురి పేర్లే ఉండే అవకాశముంది. అందులో గజ్వేల్ నుంచి సీఎం కె.చంద్రశేఖర్‌రావు, సిద్దిపేట నుంచి ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, దుబ్బాక నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, హుస్నాబాద్ నుంచి ఒడితల సతీష్, పటాన్‌చెరు నుంచి గూడెం మహిపాల్‌రెడ్డి పేర్లు ఉన్నాయి. సీఎం కేసీఆర్ పేరు తొలి జాబితాలో ఉండడం అనివార్యమే. అలాగే రాష్ట్రంలో ముఖ్యమైన మంత్రిగా ఉన్న ట్రబుల్ సూటర్ హరీశ్‌రావు పేరు ఉండడమే కొత్తేమీ కాదు. అయితే కొత్తగా అసెంబ్లీ బరిలోకి దిగేందుకు ఎదురు చూస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేరు ఉండడం విశేషం. అక్కడి నుంచి సోలిపేట సతీష్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవలే మంత్రి హరీశ్‌రావును కలిసి టికెట్ కావాలని అడిగారు. మొదటి జాబితాలో ప్రభాకర్‌రెడ్డి పేరు ఉంటే సతీష్‌రెడ్డికి నిరాశ తప్పదు. ఇక హుస్నాబాద్ నుంచి సతీష్ పేరు ఖరారు అయితే అక్కడి నుంచి టికెట్ ఆశించిన వారంతా సైలెంట్ అయిపోక తప్పదు. కీలకమైన పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి గూడెం మహిపాల్‌రెడ్డి పేరు ఉండనుంది. అక్కడి నుంచి నీలం మధు టికెట్ ఆశిస్తున్నారు. కేటీఆర్ ద్వారా తీవ్ర ప్రయత్నాలు చేశారు. పటాన్‌చెరులో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా మధు గురించి మాట్లాడిన కేసీఆర్ ఇద్దరికీ న్యాయం చేస్తానని చెప్పినట్లు ప్రచారం జరిగింది. అయితే అదే సభలో మాట్లాడిన కేసీఆర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న మహిపాల్‌రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే కాకుండా ఎమ్మెల్యే కొడంకం సతీష్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. దీంతో మహిపాల్‌రెడ్డి పేరు తొలి జాబితాలో ఉండడం ఖాయమైందనే చెప్పాలి.

ఆరు స్థానాల్లో టెన్షన్

మిగతా ఆరు నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఆశావాహులు తొలి జాబితాలో చోటు దక్కకపోతే తమ పరిస్థితి ఏమిటీ అనే టెన్షన్‌లో పడనున్నారు. సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలో నర్సాపూర్, మెదక్ స్థానాల్లో పెండింగ్ పెట్టే అవకాశముంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు వ్యతిరేక వాతావరణం ఉండడమే కాకుండా ఇతరుల టికెట్ కోసం గట్టిగా పోటీ పడుతున్నారు. గెలుపు గుర్రాలెవ్వరనేది తేల్చుకునేందుకు కొంత సమయం తీసుకుని ప్రకటించే అవకాశముందంటున్నారు. హట్రిక్ కోసం ఎదురు చూస్తున్న మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డితో పాటు రెండో సారి గెలవాలనే పట్టుదలతో ఉన్న మాణిక్యరావు, చంటిక్రాంతికిరణ్ ఉత్కంఠ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుంది. వీరితో పాటు సంగారెడ్డిలో టికెట్ తనకే అని ఎంతో ఆశతో ఉన్న చింత ప్రభాకర్‌కు కాకుండా జగ్గారెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశముంది. అదే జరిగితే ప్రభాకర్ పరిస్థితి ఏంటనేది చూడాలి.

గృహలక్ష్మి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

గృహలక్ష్మి పథకంలో వచ్చిన దరఖాస్తులను ఆయా టీమ్స్ క్షేత్ర పరిధిలో వెరిఫికేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో గృహలక్ష్మి దళిత బంధు, బిసి, మైనార్టీ బంధు, కారుణ్య నియామకాలు, జీవో 58, 59 పురోగతి, ఆయిల్ ఫాం సాగు, జిపి భవన నిర్మాణాల పురోగతి, స్వీప్ కార్యక్రమాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు వచ్చిన గృహలక్ష్మి దరఖాస్తులను క్షేత్ర పరిధిలో పరిశీలన పూర్తి చేయాలన్నారు. అర్హుల దరఖాస్తులను సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.రెండవ విడత దళిత బంధుకు అర్హుల జాబితాను అప్లోడ్ చేయాలన్నారు. బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కు రెండవ విడతలో నియోజకవర్గానికి 300 మంది లబ్ధిదారుల చొప్పున అర్హుల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. జాబితాలు ఆమోదం పొందిన వెంటనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు.ఈనెల 19న మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపిణీకి సిద్ధం చేయాలని సంబంధిత అధికారికి సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారిగా లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. రెండవ విడత జిల్లా లక్ష్యం మేరకు గొర్రెల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. రెండవ విడతలో ఇప్పటివరకు 487 యూనిట్లను లబ్ధిదారులకు అందించామన్నారు. స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 6.20 లక్షల మొక్కలు నాటడానికి లోకేషన్స్ గుర్తించాలని, గుంతలు తవ్వి సిద్ధం చేయడంతో పాటు మొక్కలు సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ఎక్కువ సంఖ్యలో సంపదవనాలు ఏర్పాటు చేయడం, ఎవెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి సారించాలని సూచించారు. కారుణ్య నియామకాలను వేగవంతం చేయాలని, జీవో 58,59 వెరిఫికేషన్ పూర్తి కావాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు జిల్లా టార్గెట్ మేరకు ఐదువేల ఎకరాల ను త్వరిత గతిన గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 1254 ఎకరాలు గుర్తించడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో అన్ని వర్గాల ప్రజలకు ఓటర్ నమోదు, ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కల్పించాలని తెలిపారు. వివిధ రకాలైన స్వీప్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



2003 డీఎస్సీవారికి పాత పెన్షన్ ఇవ్వాలి

నవతెలంగాణ-నంగునూరు

2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ ఇవ్వడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సీపీఎస్ విధానం రద్దుచేసి అందరిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి డిమాండ్ చేశారు. ఈనెల 19వ తేదీన హైదరాబాదులో జరిగే మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ను గురువారం రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,నర్మెట ప్రాథమిక పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం దశలవారుగా పోరాటం చేస్తుందన్నారు. విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రతి పాఠశాలకు స్కావెంజర్ నియమించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టు మంజూరు చేయాలని, తక్షణమే బదిలీలు ప్రమోషన్లు జరిపించాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ సత్వరమే మంజూరు చేయాలని, పీఆర్సీ కమిటి వెంటనే ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగ నర్సిరెడ్డి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కత్తుల రాం రెడ్డి, నంగునూరు మండల తపస్ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు, సతీష్, మురళి, శ్రీనివాస రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయండి

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యవర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట

రెండో ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఏఎన్ఎంలు చేస్తున్న రెండో రోజు నిరసన దీక్షకు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఏఎన్ఎంలుగా సేవలు చేయించుకుంటున్న ప్రభుత్వం ఇప్పుడు నోటిఫికేషన్‌లు , పరీక్ష లు అని కొత్త సమస్య సృష్టించి వారి పొట్ట కొడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ, పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎంల న్యాయపరమైన డిమాండ్లని ప్రభుత్వం పట్టించుకోక పోతే ఈ ప్రభుత్వం పడిపోయడం కాయం అని అన్నారు. రెండో ఏఎన్ఎంలకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. పదహారు సంవత్సరాలనుండి కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఏఎన్ఎంలను బేషరతుగా ఎటువంటి పరీక్షలు లేకుండ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ టైమ్ లో ఏఎన్ఎమ్ లు సేవ చేశారని, అలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోకపోవటం ఏంటిని ప్రశ్నించారు. కార్యక్రమంలో పి సి సి మైనారిటీ వైస్ చైర్మన్ కలీముద్దీన్, డి సి సి ప్రధాన కార్యదర్శి మున్నా, ఓ బి సి మండల అధ్యక్షులు మిద్దె ప్రసాద్, మైనారిటీ నాయకులు అర్షద్, జావేద్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-సంగారెడ్డి

సెకండ్ ఏఎన్ఎంలతో ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2 ఏఎన్ఎంల నిరవధిక సమ్మె గురువారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా నీరుడు సాయిలు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రాణాలను సైతం అడ్డుగా పెట్టి కోవిడ్ రోగులకు వైద్య సేవలు చేశారని, ఇంటింటికి వెళ్లి వ్యాక్సినేషన్ వేసిన ప్రభుత్వానికి మాత్రం రెండవ ఏఎన్ఎంలపై శ్రద్ధ లేదని ఆయన ధ్వజమెత్తారు. 2008లో ఉద్యోగంలో పెట్టుకొని నేటి వరకు రెగ్యులర్ చేయలేదని సమాన పనికి ఒకే రకమైన జీతాలు ఇస్తామన్న సీఎం కేసీఆర్ రెండవ ఏఎన్ఎంల ను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐయుటిసి ఆధ్వర్యంలో రెండవ రోజు ఆందోళనలు చేస్తున్న మంత్రులకు,ఎంపీ, ఎమ్మెల్యేలకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ వెంటనే కలగజేసుకొని రెండవ ఏఎన్ఎం లను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, సెకండ్ ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు శ్యామల, నాయకులు స్వప్న, పుష్పలత, లలిత, తులసి, కొంటన్ తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే అధికార పార్టీకి పతనం తప్పదు

జేఏసీ కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి

నవ తెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే అధికార పార్టీ నేతల పతనం తప్పదని జేఏసీ కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి సూచించారు. గురువారం ధూల్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా చేర్యాల, మద్దూరు, ధూల్మిట్ట, కొమురవెల్లి ప్రాంతాల ప్రజలు చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు వినతిపత్రాలు ఉద్యమాలు నిర్వహిస్తుంటే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రెవెన్యూ డివిజన్ విషయంలో ఏమాత్రం పట్టించుకోకపోవడం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లకపోవడం విడ్డూరమన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూడివిజన్ ప్రకటన చేయించాలని లేదంటే ప్రజల చేత తగిన బుద్ధి తప్పదని హెచ్చరించారు. నేడు 18న చేర్యాల లో జరగే రాస్తారోకోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తోర్నాల జేఏసీ గ్రామ కమిటీ ఎన్నుకున్నారు కన్వీనర్ గోనెపల్లి రమేష్, కో కన్వీనర్ పేరం కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా రచ్చ మల్లేశం, కోల పర్శరాములు, ఆకుల కనకయ్య,తాళ్లపల్లి శ్రీనివాస్, చొప్పరి రాములు, గోనెపల్లి రాజు, పంగ పర్శారములు, జహంగీర్, ముఖ్య సలహాదారులు కోల ఐలయ్య, నాంపల్లి రాంచంద్రం, పంగ ఎల్లయ్య, గోనెపల్లి కనకయ్య లతో గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్, గద్దల మహేందర్,ఆవుశర్ల యాదయ్య మండల కన్వీనర్ బండి చంద్రయ్య, కో కన్వీనర్ సుందరగిరి భాస్కర్ లు తదితరులు పాల్గొన్నారు.



పశువులకు గాలికుంటు టీకాలు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని మర్మముల గ్రామంలో విజయ డైరీ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు విజయ డైరీ చైర్మన్ డాకూరి తిరుపతిరెడ్డి గురువారం తెలిపారు. వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉండేందుకు టీకాలు వేయించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెద్దవుట్ల నరసింహారెడ్డి,కుస నరసింహులు, బస్వా రాజు బుచ్చయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశువైద్య శిబిరాన్ని వైద్యా సిబ్బందితో కలసి సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుసంవర్థక శాఖ అధ్వర్యంలో పశువులకు వేసే మందులు వేయించి, సీజన్ వ్యాధులు రాకుండా చూడలన్నారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది మధుర, అరుణ్ కుమార్, రవీందర్, లక్ష్మి, శ్రీలత, గ్రామ రైతులు, తదితరులున్నారు.

చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న చైర్ పర్సన్

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణ 32 వ వార్డులో పర్యటిస్తున్న క్రమంలో పల్లె లచ్చవ్వ అనే మహిళ ఇంటి ముందు ఉన్న చేత బావి లో నీరు పైకి ఉండటాన్ని గమనించిన సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు కాసేపు నీటిని పైకి తోడారు. ఇలా నీటిని పైకి తొడుకుంటు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు కృషి, రంగనాయక సాగర్ లో నీటిని నిల్వ చేయడం వలన నీటి జలాలు పెరిగి చేత బావిలో ,బోరు బావులలో నీరు ఉబికి రావడం జరుగుతుందన్నారు. 35వ వార్డులో వార్డు కౌన్సిలర్ శ్రీలత - శ్రీహరితో కలిసి ఆమె నడుస్తూ చెత్త ఎరివేత ఏరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నవతెలంగాణ-హత్నూర



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. గురువారం హత్నూర మండల్ దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ మహిళలకు మహిళ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు తక్షణమే కల్పించాలి అని అన్నారు. ఖాళీగా ఉన్నటువంటి టీచర్ పోస్టులు తక్షణమే భర్త చేయాలి అని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ దాదాపు రూ.5177 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ కార్పరేట్ విద్యాసంస్థల యజమానులు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి అని అన్నారు.లేదు అంటే భవిష్యత్తులో మరింత ఉద్యమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్, శ్రీనివాస్, పండు, శ్రీకాంత్, తదతరులు పాల్గొన్నారు.

మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అజీజ్ రమేష్ తో మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇటీవల కమిషన్ పెంపు చేయడం చాలా సంతోషకరమన్నారు. రేషన్ డీలర్ల కు కమిషన్ పెంచినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, శాఖ మంత్రి గంగుల కమలాకర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రేషన్ డీలర్ల గౌరవాధ్యక్షులు పద్మాదేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నాయికోటిరాజు, లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండదండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజాప్రతి పంపిణీ వ్యవస్థ జరగాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా చూసుకోవలసిన బాధ్యత డీలర్ పై ఉందన్నారు. త్వరలో రేషన్ డీలర్లకు రావలసిన అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. అనంతరం సివిల్ సప్లై కమిషనర్ వి. అనిల్ కుమార్ కలిసిన రేషన్ డీలర్ లు ఎంఎల్ఎస్ పాయింట్లలో డీలర్లు ఎదురుకుంటున్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. కోశాధికారి వజీర్ ఖాన్, ములుగు మండల అధ్యక్షులు చంద్రయ్య, మండల అధ్యక్షులు బాల నరసయ్య, రేషన్ డీలర్లు కుమారస్వామి, షరీఫ్, కనకసేన, స్వదేశ్ పాల్గొన్నారు.



పద్మశాలి అమ్మాయిని చిత్రహింసలకు గురిచేసిన వారిని శిక్షించాలి

నవ తెలంగాణ - గజ్వేల్



జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన బాలిక రేగొండ సంగీతపై దొంగతనం మోపి వేధింపులు చేస్తున్నవారిని కఠినంగా శిక్షించాలని పద్మశాలి సహకార సంఘం అధ్యక్షులు దుర్గ ప్రసాద్ డిమాండ్ చేశారు. జనగాం జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన బాలిక రేగొండ సంగీతపై దొంగతనం నేరం మోపి అదే గ్రామానికి చెందిన పెత్తందారులు ప్రభాకర్ రావు, అతని అనుచరులు కలిసి అమ్మాయిని తాళ్లతో చెట్టుకు కట్టేసి, కళ్లల్లో కారం చల్లి చిత్రహింసలు చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం,రాజేశం, ఆడెపు బా చంద్రం, పేర్ల శ్రీనివాస్,లక్ష్మణ్, గాడిపల్లి బలరాం, మంగళపల్లి సత్యనారాయణ,రాజారాం, పెండెం వెంకటేష్, గుండు శ్రీధర్, విజయ్ కుమార్, పద్మశాలి యూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, రమేష్ చంద్రశేఖర్ సదానందం మెరుగు శ్రీను కృష్ణ పోశెట్టి వెంకటేశం పాల్గొన్నారు.

సూర్యోదయ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ- మర్కుక్



చేబర్తి గ్రామ సూర్యోదయ భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు గా తోట గణేష్, ఉపాధ్యక్షులుగా శమ్మని ప్రభాకర్,తోట నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల బాల్ రాజు, కోశాధికారి కొంతం కనకయ్య, కార్యదర్శి ఎర్రబాగు కోటయ్య, సలహాదారులుగా జుర్రు మల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోట గణేష్ భవన నిర్మాణ సంఘం కార్మికుల కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమ కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానన్నారు. నారాయణ, కుమ్మరి నర్సింలు,గుర్రాల నర్సింలు,మునిగడప శేఖర్, తోట లక్ష్మణ్,యాదగిరి, ర్యాంకం యాదగిరి. భవన నిర్మాణ సంఘం సభ్యులు,తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవ తెలంగాణ - దుబ్బాక



సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాను సారం 'కమ్యూనిటీ పోలీసింగ్' లో భాగంగా గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలో లచ్చపేట మోడల్ స్కూల్ లో బాలికల, మహిళల రక్షణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి తెలిపారు. మానవ అక్రమ రవాణా, షీ టీమ్స్ దాని ప్రాముఖ్యత వాటి విధులు,పోక్సో చట్టాలు, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ వి.గంగరాజు, ప్రిన్సిపాల్ సుప్రియ, అధ్యాపక బృందం, షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

నవతెలంగాణ- తొగుట



తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పెద్దమాసాన్ పల్లికి గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ ఐలాపురం అనిల్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డితో పాటు లింగాపూర్ గ్రామానికి చెందిన ప్రకాష్, సంజీవ్, రాజు, స్వామి, దాసు, సీహెచ్. రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి,సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం,సీఎం కేసీఆర్ ముఖ్య మంత్రి కావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు దోమల కొమురయ్య,కంది రాంరెడ్డి,నాయకులు బిక్కనూరి శ్రీశైలం, మంగ యాదగిరి,నంట పరమేశ్వర రెడ్డి,బండారు రమేష్ గౌడ్,కొల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ మునిపల్లి



సమగ్ర శిక్ష అభియాన్ పథకం కింద పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి మినిమం పే స్కేల్ వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ అమలులో మైలురాయిలా ఉన్న ఉద్యోగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. మహిళా ఉద్యోగులని చూడకుండా పోలీసులు దౌర్జన్యపూరితంగా వ్యవహరించారని వెంకటేశం గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని వెంకటేశంగౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ జోగిపేట



ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోగిపేట ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం జోగిపేట 3వ వార్డులోని బృందావన్ కాలనీలో ఓటర్ల నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండేందుకు అర్హులన్నారు. కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఎలక్షన్ ఉప తహసిల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అల్లే శ్రీకాంత్, మూడో వార్డు బీఆర్ఎస్ నాయకులు ఉలువల వెంకటేశం, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

పశువులకు ఉచితంగా టీకాలు

నవతెలంగాణ-నంగునూరు



పశువులకు ఉచితంగా గాలికుంటూ నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి పి.రాంరెడ్డి సూచించారు. గురువారం నంగునూరు పశువుల ఆసుపత్రిలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులన్నింటికీ గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరని పేర్కొన్నారు.పాల ఉత్పత్తి శక్తి తగ్గి పోకుండా టీకా మందు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బాలరాజ్, వార్డు సభ్యులు రాజిరెడ్డి,రైతు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మెదక్

మెదక్‌లో ఈ నెల 23న జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మెదక్ పట్టణ ఇంచార్జ్, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్‌లు కోరారు. గురువారం మెదక్ పట్టణంలోని అవుసులపల్లి, ఔరంగాబాద్‌లోని 1,2,3 వార్డులలో పర్యటించి కుల సంఘాల నాయకులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. సీఎం బహిరంగ సభ నేపథ్యంలో భారీ జన సమీకరణ ఏర్పాట్లు చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కిషోర్, విశ్వం, వేదవతి, రాములు, జయరాజు, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, నాయకులు అశోక్, లింగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జాయింట్ కలెక్టర్ రమేష్



నవతెలంగాణ-పెద్దశకరంపేట

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ రమేష్ అన్నారు. గురువారం సాయంత్రం పెద్దశంకరంపేట మండలంలోని ఆయా గ్రామ పంచాయితీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకం అన్నారు. ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌లో భాగంగా వివరాలను సేకరించారు. ఈ నివేదికలను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు గ్రామపంచాయితీలో చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న వివరాలను ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నిసాను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 17 గ్రామపంచాయితీలలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో ఆయా ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఆయా గ్రామాల గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

కేసీఆర్‌లాంటి నాయకుడు దేశానికి అవసరం

రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరుతున్నట్టు సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఆయనకు తాము కూడా తోడుంటామనే పార్టీలోకి వలసలు పెరుగుతున్నట్టు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో యావాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసి స్వామితో పాటు ఆయన అనుచరులు సుమారు యాభై మంది కార్యకర్తలతో వంటేరు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావాపూర్ గ్రామంలో ఇప్పటి వరకు కొద్దిగొప్పో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తిగా బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. ఇంత కంటే గొప్ప నాయకుడు ఎవరులేరని ఇలాంటి నాయకుడే రాష్ట్రానికి అవసరం అంటూ ఆయనకు అండగా ఉంటామనే లక్ష్యంతో పార్టీలోకి వస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను దేశంలోని బీజేపి ప్రభుత్వం కాపీ కొట్టే పరిస్థితి నెలకొందని తెలిపారు. మండుటెండలో కూడా డ్యాములలో నీటిని చూసి గోదావరి పరివాహక ప్రాంతమా అనే అనుమానం కలిగే విధంగా నీరు పారుతున్నట్టు తెలిపారు. సాగు నీటితో రాష్ట్రంలో మూడు పంటు పండే పరిస్థితి నెలకొందని దాంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంత కంటే అభివృద్ధి చేసే నాయకుడు మరెవరు లేరని తాము కూడా అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు ముఖ్యమంత్రికి అండగా ఉంటామంటూ ఇతర పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో కనీసం ప్రతినిధులు లేని పరిస్థితి నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యావాపూర్ సర్పంచ్ శేరినర్సింహరెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ మైనారిటీ అధ్యక్షునిగా అఫ్సర్



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల కాంగ్రెస్ కమిటీ మైనారిటీ అధ్యక్షునిగా కొండపాకకు చెందిన అప్సర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్సర్ పాపన్నపేట మండలంలో సీనియర్ కాంగ్రెస్ నేతగా ప్రజలందరికీ సుపరిచితుడు. అప్సర్ నియామకం పట్ల పీసీసీ నేతలు మ్యాడమ్ బాలకృష్ణ, సుప్రభాత రావు అభినందనలు తెలిపారు. అప్సర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి పాపన్నపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పంతులు భూమన్న, మెదక్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్ మెదక్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు కమ్మరి మురళి తదితరులు పాల్గొన్నారు.

19న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-చేగుంట

ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 19న జరిగే తపస్ మహాధర్నాను విజయవంతం చేయాలని తపస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.సురేందర్ కోరారు. చేగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.సురేందర్ మాట్లాడుతూ విద్యా శాఖలోని సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం పే స్కేల్ ఇవ్వాలని, ఇందులో పని చేస్తున్న మహిళలకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. పిఇటిల, పండిట్ల ఉన్నతీకరణ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేసి, ఐ.ఆర్ ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు వై. మాధవి, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్, రఘుపతి, భవాని, రాజేశ్వర్, సుమతి, సరస్వతి, శంకర్ సింగ్ రాథోడ్, యాదగిరి, సుధాకర్ రెడ్డి, చక్రదర్ శర్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ - మెదక్

తెలంగాణకు హరితహారంలో భాగంగా పచ్చదనం, పరిశుభ్రతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఎంపిడిఓలు, పంచాయతీ అధికారులతో జిల్లాలో తెలంగాణకు హరితహారం సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి మెదక్ పర్యటన సందర్భముగా రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా మొక్కలు నాటాలని ఆదేశించారు. జాతీయ రహదారికి ఇరువైపులు నాటిన మొక్కల సంరక్షణ చేపట్టాలని, బయోఫిన్సిన్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ పరిధిలో జరిపే బ్లాక్ ప్లాంటేషన్ సంపద వనాలను సంరక్షించుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలని తలంపుతో జిల్లాలో సంపద వనాలు ఏర్పాటు చేశామని, సంరక్షణ బాధ్యత అధికారులదేనని అన్నారు. హైదరాబాద్‌కు దగ్గరగా మెదక్ జిల్లా ఉన్నందున రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లాను సందర్శించే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డుకు ఇరువైపులు నాటిన మొక్కల సంరక్షణ, హరితహారం, సంపద వనాలను కాపాడుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో హరితహారం ద్వారా పచ్చదనం గణనీయంగా పెరిగిందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సైతం మొక్కలు పెంచడానికి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డీఎఫ్ఓ రవి ప్రసాద్, డీఆర్డిఏ పీడీ శ్రీనివాస్, పీఆర్ ఈఈలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జప్తి శివునూర్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని జప్తి శివునూర్ గ్రామంలో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మైనంపల్లి రోహిత్‌కు గ్రామస్తులు డప్పు చప్పుళ్ళతో ర్యాలీగా, టపాకాయలతో స్వాగతం పలికారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తరపున గ్రామంలో త్రాగు నీటి ఎద్దడిని నివారించడానికి బోరు వేసి దానిని ఆర్.ఓ ప్లాంట్‌కు అనుసంధానం చేశారు. గ్రామ సర్పంచ్ షేక్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మైనంపల్లి రోహిత్ రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను, బోరును ప్రారంభించారు. అనంతరం రోహిత్ పది మంది అనాధ పిల్లలకు ఇరవై ఐదు వేలు పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేయించి బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ తాను మాటల మనిషి కాదని చేతల మనిషినని, ఈ రోజు తొలిసారి గ్రామానికి వచ్చానని, రావడానికి ముందే గ్రామ నీటి సమస్యను పరిష్కరించానన్నారు. రోహిత్ మాట్లాడుతూ తనకు ఒక సారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఇరవై సంవత్సరాలు ముందుకు తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో రోహిత్‌తో పాటు జప్తిశివునూర్ సర్పంచ్ షేక్ షరీఫ్. ఎం.ఎస్.ఎస్.ఓ అధ్యక్షుడు రుక్మద్దీన్, మాజీ సర్పంచ్ అంజయ్య, శంకరంపెట్ సర్పంచ్ రాజీ రెడ్డి, ఎండీ మున్వర్, గణేష్, చందు, బిక్షపతి, నాగేష్ యాదవ్, పోచయ్య, బి భూమయ్య తదితరులు ఉన్నారు.

జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

- వేల సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగ యువత
- అంబరాన్నంటిన ఎమ్మెల్సీ శేరి జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్సీ రిటర్న్ గిఫ్ట్ అదుర్స్







నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. మెదక్ నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత వేల సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్సీ శేరి తన పుట్టిన రోజు సందర్భంగా జాబ్ మేళా పేరిట నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం అదిరిపోయింది. మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్స్, ద్వారకా గార్డెన్స్‌లలో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా, రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన వచ్చింది. విప్రో, జెన్ ప్యాక్, టాటా, హెటిరో డ్రగ్స్, మెడ్ ప్లస్, అరబిందో, హెచ్‌సీఎల్, అపోలో, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ, ఆక్సిస్, ముత్తూట్ గ్రూప్ వంటి 70 కి పైగా సాఫ్ట్‌వేర్, ఫార్మా కంపెనీలతో పాటు కార్పోరేట్ ఆసుపత్రులలో 4000 ఉద్యోగాలు కల్పించే విధంగా జాబ్ మేళాను నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత తరలిరావడంతో సాయి బాలాజీ, ద్వారకా గార్డెన్స్ కిక్కిరిసి పోయాయి. యువత విద్యార్హతను బట్టి ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగింది. సుమారు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనాలు పొందే ఉద్యోగావకాశాలు లభించడంతో యువత సంతోషం వ్యక్తం చేశారు.

అంబరాన్నంటిన ఎమ్మెల్సీ శేరి జన్మదిన వేడుకలు

సీఎం రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి 61వ జన్మదిన వేడుకలు మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ, ద్వారకా గార్డెన్స్‌లో వేల సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగ యువత, యువజన, ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తల మధ్య అంబరాన్నంటేలా జరిగాయి. అంతకుముందు ప్రభుత్వ అతిథి గృహం నుంచి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

మెదక్ ప్రాంత బిడ్డగా సేవలందిస్తా

మెదక్ ప్రాంత బిడ్డగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తానని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. మెదక్ ప్రాంతం సామాజికంగా వెనుకబడి ఉందని, దానికి ఎన్నో కారణాలు ఉన్నాయని, ఎవరిని బాధ్యులను చేయలేమని తెలిపారు. మెదక్ ప్రాంత బిడ్డగా పుట్టిన ఊరుకు తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. చదువుకున్న ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే సాధ్యం కాదని, ప్రభుత్వానికి నిర్దిష్టమైన ఉద్యోగాల సంఖ్య మాత్రమే ఉంటుందని తెలియజేశారు. జాబ్ మేళా ద్వారా 70 కంపెనీల్లో 4 వేల ఉద్యోగాలను ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఆస్పత్రి ఎదుట మృతురాలి బంధువుల ఆందోళన



నవతెలంగాణ-నర్సాపూర్

డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ పట్టణంలో ఆసుపత్రి ఎదుట మృతురాలి బంధులువులు ఆందోళన చేపట్టారు. ఇందుకు సంబంధించిన మృతురాలి కుటుంబీకుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చైతన్యపురి కాలనీకి చెందిన ఇటికల ఇందిరా (40) గర్భసంచి సమస్యతో బాధపడుతూ గత రెండు రోజుల క్రితం నర్సాపూర్ పట్టణంలోని పద్మజ ఆస్పత్రిలో చేరింది. అయితే వైద్యులు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆగస్టు 15న ఆమెకు గర్భసంచి శస్త్ర చికిత్స నిర్వహించారు. అప్పటి నుంచి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఆమె ఆస్పత్రిలో మృతి చెందారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందంటూ ఆరోపిస్తూ మృతురాలి బంధువులు ఆసుత్రి ముందు ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకొని ఎస్సై శివ కుమార్ తమ సిబ్బందితో ఆసుపత్రికి హుటాహుటిన చేరుకు న్నారు. ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధు వులకు నచ్చజెప్పి, పూర్తి వివరాలు తెలుసుకొని బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై శివకుమార్ చెప్పడంతో మృతిరాలి బంధువులు ఆందోళన విరమించారు. ఈ సంఘటనపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు అందితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు .

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్న ప్రభుత్వం

- 31 వరకు కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం
- తొలి రోజు 70 మంది అనుమానితుల గుర్తింపు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్





నవతెలంగాణ-మెదక్

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 31 వరకు ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రెండు సంవత్సరాలకు పైబడిన ప్రతి వ్యక్తిని నిశితంగా పరీక్షిస్తారన్నారు. గురువారం మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 52,263 మందిని పరీక్షించగా, 70 మంది అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. కుష్టు వ్యాధికి సంబంధించిన లక్షణాలు కలిగిన వ్యక్తులను గుర్తించి వారిని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి వైద్యాధికారిచే పరీక్షించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి అనేది మైకో బాక్టీరియమ్ లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి అని, ఈ బ్యాక్టీరియా సోకిన వారికి ప్రాథమిక దశలో శరీరం మీద తెల్లటి, రాగి లేదా గోధుమ రంగు కలిగిన మచ్చలు ఏర్పడుతాయన్నారు. మచ్చ ఉన్న చోట స్పర్శ కోల్పోయి మొద్దుగా ఉంటుందని, కొన్ని సందర్భాల్లో చేతి లేదా కాలి వేళ్ళు వంకరగా ఉన్నా, తెలియకుండా గాయాలైనా, బరువు ఎత్తలేక పోయిన, నడుస్తున్నప్పుడు చెప్పులు జారుతున్నా, వేడి వేడి పాత్రలు ముట్టు కున్నప్పుడు తెలియక పోయినా వ్యాధి లక్షణాలుగా అనుమానించాలని తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది తమ ఇంటిని సందర్శించినప్పుడు ఇంట్లోని ప్రతి వ్యక్తి తప్పకుండా పరీక్ష చేయించుకోవాలని, తెలిసిన వ్యక్తులకు కుష్టువ్యాధి లక్షణాలు ఏమైనా ఉంటే వారి వివరాలు తెలియజేయాలని కోరారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేయించుకొని మల్టీ డ్రగ్ తెరపీ మందులు వాడటం ద్వారా వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. లేనిపక్షంలో భవిష్యత్తులో అంగవైకల్యం ఏర్పడే అవకాశం ఉంటుందని, ఎండిటి మందులు వాడడం ద్వారా వంద శాతం వ్యాధి నయమవుతుందని వివరించారు. లేదంటే ఇతరులకు ముఖ్యంగా చిన్న పిల్లలు వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కుష్టు రహిత జిల్లాగా మార్చడానికి ఆరోగ్య శాఖ కృషి చేస్తుందని ప్రజలు భాగస్వాములై సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాలి

- జిల్లాలో 19న 5 కే రన్
- ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి
- కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

ఎన్నికల్లో తప్పక ఓటు వేస్తాను అనే నినాదంతో 5 కే రన్ ఈనెల 19న ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఎన్నికల అధికారులతో 5 కే రన్ విజయవంతం చేయడానికి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 19న ఉదయం 6 గంటలకు జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని నమోదు చేయించేందుకు, ఓటింగ్ శాతం పెంచడానికి, ఈ 5 కే రన్ (పరుగు) ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 5 కే రన్ మెదక్ వెల్కమ్ బోర్డు నుంచి చర్చి ప్రాంగణం వరకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. మెదక్ ఆర్డిఓ మెదక్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా, నర్సాపూర్ ఆర్డిఓ నర్సాపూర్ నియోజక వర్గానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని తెలియజేశారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనే విధంగా సంబంధిత ప్రిన్సిపల్స్, డీఈఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనేలా జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. యువ ఓటర్లు, వాకింగ్ అసోసియేట్ సభ్యులు, ప్రజలు ఈ 5 కే రన్ లో పాల్గొనాలని తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికలలో జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన సదస్సులు చేపట్టాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని నమోదు చేసేవిధంగా అన్ని స్థాయిలలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల ఆగస్టు 21న సీనియర్ సిటిజన్ల దినోత్సవం సందర్భముగా, జిల్లాలో ఓటర్ నమోదు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాలలో యువజన సంఘాలు, రాజకీయ ప్రతినిధులు, గ్రామ పెద్దల సమన్వయంతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు నమోదు కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గాలలో ఓటర్ నమోదు, ఓటింగ్ శాతం పెంచటానికి బిఎల్ఓలు, సూపర్ వైజర్లు ఇంటింటి సర్వే ఖచ్చితంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి రోహిణి ప్రియదర్శని, అదనపు కలెక్టర్లు రమేష్, జి వెంకటేశ్వర్లు, డిడబ్లుఓ బ్రాహ్మిజి, డిపిఓ సాయిబాబా, మెదక్, నర్సాపూర్ ఆర్డిఓలు, స్వీప్ అధికారి రాజిరెడ్డి, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అర్హులందరికీ ఇవ్వాలి









నవతెలంగాణ - మెదక్ : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం మెదక్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని నచ్చజెప్పినా వినకపోవడంతో బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందాలన్నారు దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, అర్హులైన బీసీలకు బీసీ బందు ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతువు, అంగవైకల్య, ఒంటరి మహిళ పింఛన్లను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండవీన, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట : అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు, గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక, నిరుద్యోగ భృతి అర్హులకు ఇవ్వకపోవడం వంటి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు రాస్తారోకో చేపట్టారు. ఘనపురం ఏడుపాయల ఆయకట్టు పెంచకపోవడం, దళిత బంధు నీరుగార్చడం, బీసీలకు లక్ష రూపాయల మంజూరులో లోపాలు, తదితర హామీలు బీఆర్ఎస్ పార్టీ నెరవేర్చకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అర్హులందరినీ సంతృప్తి పరచే విధంగా హామీలు నెరవేర్చులని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని బీజేపీ నాయకులకు నచ్చజేప్పె యత్నం చేయడంతో పోలీసులు బీజేపీ నాయకులకు మధ్య వాగ్వాదం చెలరేగింది. తర్వాత బలవంతంగా పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తర్వాత వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. బీజేపీ నాయకులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల సుధాకర్ , శ్రీరామ్ నరేష్ , మండల ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వడ్ల బాగేష్, మండల నాయకులు చింతకుంట చంద్రయ్యమాజీ ఎంపీటీసీ రమణ , సుంకరి కిష్టయ్య, మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్ పాషా, ఎస్టీ మోర్చా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ , మండల బీజేవైఎం అధ్యక్షులు రామచందర్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ నర్సింలు, మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు లంగడి దుర్గయ్య, యేసు, సాయిబాబా, సునంలక్ష్మణ్, సాయి, నాంపూర్ లక్ష్మణ్, అడివప్ప పాపన్నపేట శక్తి కేంద్ర ఇంచార్జ్ సుంకరి కిష్టయ్య, అనిల్ గౌడ్, విట్టల్, శంకర్ గౌడ్, పార్టీ బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు, బీసీ బంధు, కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఇచ్చిన మాటను తుంగలో తొక్కారని ఆరోపించారు. ప్రజలను మోసగిస్తూ రాజకీయ లబ్దికోసం ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల రమేష్, ప్రశాంత్ గౌడ్, గజం రాజు, రేగుల కుమార్, శంకర్, జాల పోచయ్య, తాడెం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని. నర్సాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం నర్సాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళ్లు పూర్తయినా ఇప్పటివరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి దళితునికి దళితబందుతో పాటు బీసీ బందును ఇవ్వాలని, రైతులకు వడ్డీతో రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలలో నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ కుమార్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ గౌడ్, కౌన్సిలర్ రాజేందర్ అనిల్, ప్రేమ్ కుమార్ యాదవ్, ఆంజనేయులు, గుండం శంకర్, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి 25 సంచుల సిమెంటు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి, దేవాలయ నిర్మాణానికి గురువారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, తన వంతు సహాయంగా 25 సంచుల సిమెంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామస్తులు ప్రభాకర్, సహదేవ్, అశోక్, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేత



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని ఇటీవల కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోయిన 36 మందికి ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను గురువారం తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ మోదం శ్రీనివాస్,తహశీల్దార్ శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సర్పంచ్ రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న జయంతి పెద్ద ఎత్తున తరలిరావాలి

నవ తెలంగాణ-నర్సాపూర్

గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందని గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ తెలిపారు. ఈ ఉత్సవాలకు నర్సాపూర్ నియోజకవర్గంలోని గౌడ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాట నిలబెట్టుకున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రైతు రుణమాఫీ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి అన్నారు. రుణమాఫీ అయిన రైతులతో కలిసి గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ రైతు పక్షపాతిగా మరోసారి నిరూపించుకున్నారని, రుణమాఫీ చేయడం వలన పేద మధ్యతరగతి రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ సంతోష్, స్థానిక నాయకులు అంకుష్ వలి , జేపీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలిగా శైలజ



నవతెలంగాణ-సిద్దిపేట

అంగన్వాడి సిద్దిపేట ప్రాజెక్టు అధ్యక్షురాలిగా శైలజను ఎన్నుకున్నట్లు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు జయ శ్రీ, జిల్లా కార్యదర్శి పుష్ప లు తెలిపారు. మంత్రి హరీశ్ రావు తమకు పని భారం తగ్గించారని, 14 రిజిస్టర్లు రాయాల్సి ఉండగా వాటిని ఐదు రిజిస్టర్లకు తగ్గించినందుకు తమ అసోసియేషన్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్ రెడ్డి సమక్షంలో సిద్దిపేట నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. ఉపాధ్యక్షురాలుగా జ్యోతి, కార్యదర్శిగా రమాదేవి, సలహాదారుగా నాగరాణిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు కృష్ణవేణి, పద్మ ,ప్రమీల, రాజేశ్వరి, విజయ, నాగరాణి, వినోద, శబరి , కళ్యాణి, రేణుక, శృతి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల హర్షం

- ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దెవేందర్‌రావు



నవతెలంగాణ-కోహెడ

రుణమాఫీతో మరోమారు రైతు ప్రభుత్వమని నిరూపించుకుందని దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోహెడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు లక్ష రూపాయల లోపు పంట ఋణం తీసుకున్న 171 మంది రైతులకు రూ. ఒక కోటి 9 లక్షల 52 వేల నూట యాభై నాలుగులను రైతుల ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమచేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతు ఋణమాఫీ ద్వారా మరొకమారు నిరూపించుకున్నారన్నారు. ఇచ్చినమాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు, మంత్రి తన్నీరు హరీశ్‌రావు, శాసన సభ్యులు వొడితెల సతీష్ కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

12న గురుకుల కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్

- మెదక్ ఈస్ట్ రీజియన్ ప్రాంతీయ సమన్వయకర్త నిర్మల



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు శనివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు మెదక్ ఈస్ట్ రీజియన్ ప్రాంతీయ సమన్వయకర్త కె.నిర్మల తెలిపారు. కళాశాలలో చేరే విద్యార్థులు ఎస్సెస్సీ రెగ్యులర్‌గా ఉత్తీర్ణత సాధించాలన్నారు. శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతాయని, 12 గంటల తరువాత సీట్ల కేటాయింపు ఉంటుందని, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మరమ్మతులు చేసి సాగునీరందించాలి

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తి
- గండిపడిన డీ7 కాలువ ప్రాంతం పరిశీలన



నవతెలంగాణ-బెజ్జంకి

ఇటీవల కురిసిన వర్షాల వల్ల డీ7 సాగు కాలువ గండిపడిన సంబధిత గుత్తేదారు మరమ్మతులు చేయిడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారులు గండిపడిన కాలువకు మరమ్మతులు చేయించి సాగు నీరందించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కోరారు. గురువారం బెజ్జంకి శివారులో గండిపడిన డీ7 కాలువ ప్రాంతాన్ని కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. వర్షాల్లేక రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని, గండిపడిన డీ7 కాలువకు మరమ్మతులు చేసి త్వరితగతిన సాగు నీరందించేలా ఎమ్మెల్యే, సంబధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి రామకృష్ణ రెడ్డి,రైతులు కరివేద వెంకట్ రెడ్డి,జక్కుల రాజయ్య,పల్లె రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు పాసులు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ లో 5 నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లను మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,10, 11 వార్డుల కౌన్సిలర్‌లు బంగారయ్య, శ్రీజ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సుప్రియ, కౌన్సిలర్ ఆస స్వామి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ పలువురున్నారు.

సభ్యత్వ నమోదు చేపట్టిన పీఆర్‌టీయూ



నవతెలంగాణ-మిరుదొడ్డి

పీఆర్‌టీయూ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మిరుదొడ్డి మండల శాఖ మండల కేంద్రంతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్ మండలంలోని అన్ని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవాధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి హాజరై ప్రధాన సమస్యలైన బదిలీలు ప్రమోషన్ల సమస్యల పరిష్కారం త్వరలో లభిస్తుందని, దానికోసం పి ఆర్ టి యు ప్రత్యేకంగా దృష్టి సారించిందని తెలిపారు. ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి సారధ్యంలో ఉపాధ్యాయులకు మెరుగైన ఐఆర్‌తో పాటు పిఆర్సి వచ్చేటట్లు పీఆర్‌టీయు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేజీబీవీ సిబ్బందికి కనీస వేతనం అమలయ్యేలా, మోడల్ స్కూల్ సిబ్బందికి బదిలీలు జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ది వెంకటేష్ , కనకా రెడ్డి, రాష్ట్ర బాధ్యులు సోమగారి నాగిరెడ్డి, దుబ్బుడు రాజిరెడ్డి, తలారి ఎల్లేష్, కొండం శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్ జిల్లా నాయకులు చంద్రారెడ్డి, మహేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-తొగుట

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద మసాన్ పల్లి పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం సిద్దిపేటకు చెందిన ఎర్వ రాజు, అక్కం శివకుమార్‌లు మోటర్ సైకిల్‌పై దుద్దేడ టోల్ గేట్ నుంచి తొగుట వైపు వెళ్తున్నారు. పెద్ద మసాన్ పల్లి సమీపంలో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో వెనుక వైపు కూర్చున్న ఎర్వ రాజు (33) కిందపడి అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ నడుపుతున్న శివకుమార్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన శివకుమార్ చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి అక్బర్‌పేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన బోయిని మహేష్ కాంగ్రెస్ పార్టీ నుంచి చాకలి అశోక్, ఈదారి స్వామి, ఈదారి మహేష్‌లు బీజేపీ నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నేడు ప్రత్యేక రాష్ట్రంలో యువకులు పార్టీకి తనవంతుగా కృషి చేసి రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగరేయాలని కోరారు. యూత్ మండల ఉపాధ్యక్షులు పడాల రాజు డైరెక్టర్ అభిలాష్ రావు నేరెళ్ళ , సాకలి శ్రీకాంత్, కట్కే రాజు, శేరి శేకర్, అశోక్‌లి గ్రామ అధ్యక్షుడు పోతరం సురేష్ యూత్ గ్రామ అధ్యక్షులు పాలమాకుల ఆంజనేయులు గౌడ్‌లు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న వైన్స్ టెండర్లు

- తిగుల్ నర్సాపూర్ వైన్స్‌కు అత్యధికంగా 80 టెండర్లు
- ఆరు వైన్స్‌లలో ఒకటే టెండర్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం మద్యం దుకాణాలకు 2023-25 సంవత్సరానికిగాను టెండర్లను ఆహ్వానించడంతో జిల్లాలోని 93 మద్యం దుకాణాల కోసం బుధవారం నాటికి 1326 టెండర్లను వేశారు. మద్యం దుకాణాల కోసం టెండర్లు వేయడానికి ప్రభుత్వం సుమారు పది రోజుల సమయాన్ని ఇచ్చింది. జిల్లా వ్యాప్తంగా 93 మద్యం దుకాణాలను నడుపుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ దుకాణాలలో గౌడ కులస్తులకు, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం రిజర్వేషన్లను కూడా ప్రకటించడంతో, జిల్లాలో 16 గౌడ కులస్తులకు, 9 ఎస్సీలకు మద్యం దుకాణాలు కేటాయించబడ్డాయి. 18వ తేది చివరి రోజు కావడంతో, 18న ఎక్కువగా టెండర్లు పడే అవకాశాలు ఉన్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు.

తిగుల్ నర్సాపూర్ వైన్స్ కోసం 80 టెండర్లు

ఒక్కొక్క మద్యం దుకాణానికి ఒక వ్యక్తి ఎన్ని టెండర్లైనా వేయడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఒక టెండర్‌కు రూ రెండు లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఆశావాహులు అత్యధికంగా జగదేవ్పూర్ మండలంలోని తిగుల్ నర్సాపూర్ మద్యం దుకాణానికి బుధవారం సాయంత్రం నాటికి 80 టెండర్లను వేశారు. ఇవి ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. అదేవిధంగా షాప్ నెంబర్ 19,64 ,65 ,77 ,80 ,93 లలో కేవలం ఒక్క టెండర్ మాత్రమే బుధవారం సాయంత్రం నాటికి పడింది. వీటిల్లో కూడా టెండర్లు పెరిగే అవకాశం ఉన్నాయని తెలుస్తుంది. ఆశావాహులు చివరి రోజున ఏ మద్యం దుకాణంలో టెండర్లు తక్కువ పడ్డాయో చూసుకొని వాటిల్లో ఎక్కువగా టెండర్లు వేసే అవకాశం ఉంటుందని మద్యం షాప్ నిర్వాహకులు చెబుతున్నారు.

రూ 26 కోట్ల ఆదాయం

ఇంకా రెండు రోజులు గడువు ఉన్నప్పటికీ బుధవారం సాయంత్రం నాటికి 93 వైన్ దుకాణాలకు 1326 టెండర్లు పడ్డాయి. వీటి ఆదాయం రూ 26.52 లక్షలు. దీంతో ప్రభుత్వానికి 26 కోట్ల ఆదాయం చేకూరినట్టే. ఇంకా రెండు రోజులలో ఎన్ని టెండర్లు పడతాయో, సుమారుగా రూ.50 కోట్లు జిల్లా నుంచి ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది.

హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు

శ్రీనివాస్, సిఐ, ఎక్సైజ్ శాఖ.

టెండర్లు వేయడానికి వచ్చే వారికోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాము. అక్కడ అన్ని వివరాలను వారికి వివరిస్తున్నాము. అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాం. మంచినీటి సౌకర్యం కూడా కల్పించాము. చివరి రోజులలో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నాం.

మరోసారి ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి టికెట్ కేటాయించాలి

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-చేర్యాల

మరోసారి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించి జనగామ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం టూరిజం ప్లాజాలో జనగామ టికెట్ కోసం పల్లా రాజేశ్వర్ రెడ్డి స్థానిక అసంతృప్తి నాయకులతో రహస్య సమావేశాలు నిర్వహించడంతో ఇందుకు కౌంటరుగా గురువారం చేర్యాల మండల కేంద్రంలో ఎమ్మెల్యే మద్దతుదారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరుణాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గెలుపుతో బీఆర్ఎస్ కంచుకోటగా మారిన జనగామ నియోజకవర్గ టికెట్ కోసం పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రయత్నాలు చేయడం నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఒకప్పుడు కరువు గడ్డగా ఉన్న జనగామ ప్రాంతం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి హయాంలో సాగు, తాగు నీరువంటి సమస్యలు పరిష్కరించడంతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందన్నారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ద్వారా పదవులు పొందిన నాయకులు స్వలాభం కోసం అసమ్మతి గళం వినిపించడం సరికాదన్నారు. 2023 ఎన్నికల్లో ముత్తిరెడ్డిని ఎదుర్కొలేక అసత్యపు ప్రచారాలు చేయడంతో పాటు స్వంత పార్టీ నేతలతో కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని ప్రతిపక్ష పార్టీల నేతలపై మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి జనగామ గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, ఉళ్ళెంగల ఏకానందం, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత, యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య కౌన్సిలర్లు సతీష్, చంటి, వీరన్న పేట, చిట్యాల, పోతిరెడ్డిపల్లి, కడవేరుగు, శభాష్ గూడెం సర్పంచులు, ఎంపీటీసీలు శివ శంకర్ గౌడ్, మిట్టపల్లి సులోచన, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి నాజర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుబ్బాక సోలిపేట సుజాత ఆత్మీయ పలకరింపు



నవతెలంగాణ-దుబ్బాక

ఎన్నికల సమీపిస్తున్న వేళ దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు సతీష్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఆత్మీయ పలకరింపులు, పరామర్శలు, ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలతో ప్రజలతో మమేకమవుతున్నారు. కొద్దిరోజుల కిందట దుబ్బాక నియోజకవర్గ రామలింగారెడ్డి అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సిద్దిపేటలో ఓ ఫంక్షన్ హాల్‌లో రహస్య మంతనాలు జరిపారు. ఈ మధ్యనే జిల్లా మంత్రి తన్నీరు హరీష్ రావును సోలిపేట సుజాత, కుమారుడు సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమలో ఒకరికి దుబ్బాక టికెట్ కేటాయించాలని మంత్రిని అడిగినట్లు సమాచారం. అందులో భాగంగా బుధవారం దుబ్బాకలో సుడిగాలి పర్యటన చేశారు. పురపాలిక కేంద్రంలోని 18 వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డిని, 13, 16 వార్డుల కౌన్సిలర్లు ఆస సులోచన స్వామి, దేవుని లలిత చంద్రయ్య, గన్నె నారాయణరెడ్డి, బోనాల యాదగిరి, పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి, హార్డ్ వర్కర్ పండులను ఆత్మీయంగా పలకరించారు. బీఆర్ఎస్ నేతలు ఆస రాజశేఖర్,పెంటి కిషన్ పలువురున్నారు.

గిరిజన బందు తక్షణమే అమలు చేయాలి

- గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంద్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లో గిరిజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు అమలు చేస్తున్న ప్రభుత్వం గిరిజనులపై వివక్ష చూపుతున్నారన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 17న సీఎం కేసీఆర్ ప్రకటించి పది నెలలు గడుస్తున్నా అమలు కావడం లేదన్నారు. మరో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో గిరిజన బందు ఎప్పుడు అమలుచేస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన మంత్రి, ఎంపీ, ఎంఎల్ఏలకు చిత్తశుద్ధి ఉంటే సీఎం కేసీఆర్‌పై వత్తిడి తేవాలన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన బందు సాధన కోసం గిరిజనులు, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు, మేధావులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు శివరాజ్, జిల్లా కార్యదర్శి బానోత్ వెంకటేష్ నాయక్, యాదగిరి నాయక్ రవి నాయక్ బాలు నాయక్ రమేష్ నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు పునాదిలాంటి వారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో ఉమ్మడి జిల్లా మండలంలోని బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటింటికి అవగాహన కల్పించాలన్నారు. కార్యకర్తలు ప్రతి ఒక్కరు చురుగ్గా పనిచేసి అధికార పార్టీని గెలిపించుకునే ప్రయత్నం చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటింటికి మంచినీరు సరఫరా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతులకు రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ వంటి ప్రతి కుటుంబానికి అందించిందన్నారు. మళ్లీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నారన్నారు. కార్యకర్తలకు చీమకుట్టినా అండగా ఉంటామనే ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్‌రావు, బక్కి వెంకటయ్య, సతీష్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, మిరు దొడ్డి, దుబ్బాక మండలాల జెడ్పీటీసీలు లక్ష్మీ లింగం, రవీందర్ రెడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, పుష్పలత వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

దేశంలో గర్వించదగ్గ సంక్షేమ పథకాలు అమలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా గర్వించదగ్గ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అహ్మదీపూర్‌లో సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులకు గురువారం భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్న వెనకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు పథకం, రైతుబీమా పథకం, మన ఊరు-మన ప్రణాళిక (పథకం), అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకం వంటి ఎన్నో పథకాలు ఉన్నాయన్నారు. మంచి పనులు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజల అండదండలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, వార్డు సభ్యులు, బుచ్చిరెడ్డి, అయ్యాలం, నాయకులు వడ్ల నరేష్, బాలయ్య, సాకలి శ్రీనివాస్, కొత్తపల్లి రామగౌడ్, రాములు గౌడ్, నాంపల్లి, సంతోష్, శ్రీనివాస్, ప్రభాకర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్



నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ కుటుంబ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం అనాజీపూర్, టెంకంపెట్, ఆరేపల్లి చిన్న ఆరేపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలు వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కమిటీలు వేసి కార్యకర్తలు అందరిని ఏకం చేస్తామన్నారు. కేసీఆర్ కుటుంబ, అవినీతి పాలనకు చరమగీతం పాడాలన్నారు. అనాజీ పూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నే కృష్ణ, ఉపాధ్యక్షులు పల్లె పెంటయ్య, టెంకంపెట్ గ్రామ అధ్యక్షులు బయ్యారం స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు మైసని మహేష్, పెద్ద ఆరేపల్లి గ్రామ అధ్యక్షులు బాకి మల్లేశం, ఉపాధ్యక్షులు బుమల్ల సాయిబాబు, చిన్న ఆరేపల్లి అధ్యక్షులు ఎర్రోళ్ల రాములు, ఉపాధ్యక్షులు మహమ్మద్ సాజిద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, కార్యదర్శి మల్లేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు రమేష్, యువజన నాయకులు అనిల్ గౌడ్, కె.దయాకర్, దుర్గ ప్రసాద్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి,బాబు, వెంకట్, నర్సింలు, డా. శ్రీనివాస్,కిరణ్,మాజీ ఎంపీటీసీ జాని,మాజీ సర్పచు మల్లేశం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి నాగలి బహుకరణ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా నూతన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మహిళ కార్యకర్తలు మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డికి టేకు కట్టేతో చేసిన నాగలిని బహుకరించారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి ఇరు మండల పార్టీ బీఆర్ఎస్ భూత్ అధ్యక్షులకు మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్బీఆర్ గార్డెన్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నూతన అక్బర్ పేట భూంపల్లి మండల రైతుల మేలు కోసం తాజాగా నిధులు మంజూరు చేసిన సందర్భంగా రైతుల పక్షాన ఎంపీకి నాగలిని బహూకరించామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవీందర్, జ్యోతి కృష్ణ మార్కెట్ కమిటీ చైర్పర్సన్, ఎంపీటీసీ చంద్రసాగర్, నాయకులు చింతల కృష్ణ, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, రవి చారి, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,దమ్మగౌని ప్రవీణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదగిరి, మహిళ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి



నవతెలంగాణ -దౌల్తాబాద్

దొమ్మాట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా బుర్రల స్వామిని, ఉపాధ్యక్షులుగా కొండోజి శ్రీనివాస్‌ను నియమించామని మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వారు సూచించారు. ఐదేళ్ల నుంచి కనబడని శ్రావణ్ కుమార్ రెడ్డి ఎన్నికల రాగానే ప్రజలను మభ్యపెట్టె కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆయన మాటలను ప్రజలు ముమ్మాటికి నమ్మే పరిస్థితి లేదన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీద అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా అబద్ధకరమైన మాటలు మాట్లాడడం మానుకోవాలన్నార . చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ కార్యకర్తలతో మమేకమై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ మాధవిశెట్టి భద్రయ్య , జనగాంమల్లారెడ్డి అలాగే ఎన్నికైన కమిటీ మెంబర్లు రాజు, అబ్రహం ,స్వామి, కనకయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో ఆశించిన దిగుబడులు

- టీఎస్ సీడ్స్ మేనేజర్ కోటిలింగం



నవతెలంగాణ-బెజ్జంకి

నాణ్యమైన విత్తనాలతో ఆశించిన దిగుబడులు సమకూరుతాయని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ కోటిలింగం తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద తెలంగాణ విత్తన రథం ద్వారా నాణ్యమైన వరి,శనగ,తదితర విత్తనాలపై రైతాంగానికి కోటిలింగం అవగాహన కల్పించారు..తెలంగాణ రైతాంగం నకిలీ విత్తనాల బారినపడి నష్ట పోకుండా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తోందన్నారు. విత్తనాలు అవసరమగు రైతులు పీఏసీఎస్,ఆగ్రోస్ తదితర కేంద్రాల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే వాడాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించి రైతులకు మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని దళారులకు రీజినల్ మేనేజర్ హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ వాసు,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి: ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం తెలిపారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నేడు 10:30 గంటలకు సంగారెడ్డి కలెక్టరేట్ కాంప్లెక్స్ లో గల ఆడిటోరియం నందు జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు ,వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

రెండోరోజు సినిమా తిలకించిన విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి



మహాత్మా గాంధీ చలనచిత్రం ఉచిత ప్రదర్శనలో భాగంగా రెండోరోజు జిల్లాలో 5,955 మంది విద్యార్థులు చలనచిత్రాన్ని వీక్షించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం తెలిపారు. గురువారం జిల్లాలోనీ (11) సినిమా థియేటర్లలలో సినిమాను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డి లోని సితార థియేటర్లో (500) మంది విద్యార్థులు, నటరాజ్ థియేటర్లో (450) మంది విద్యార్థులు, రుక్మిణి థియేటర్లో (460) మంది , జహీరాబాద్ లోఎస్ వి సినీ మాక్స్ థియేటర్ లో (305) మంది, శ్రీ మోహన్ టాకీస్ లో (750), మహేశ్వరి థియేటర్ లో (750) మంది, నారాయణఖేడ్ లోని శ్రీ వెంకటేశ్వర థియేటర్ లో (530) మంది, పటాన్చెరు శివరంజని డీలక్స్ లో(520) మంది, ఎస్ వి సినీ స్క్వేర్ థియేటర్లో (660) మంది, సదాశివపేట మహేశ్వరి థియేటర్ లో(510),జ్యోతిలో (520) మంది విద్యార్థులు గాంధీ చలనచిత్రాన్ని తిలకించారని కలెక్టర్ పేర్కొన్నారు.

ఫోటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఓనర్స్ సమావేశం గురువారం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా గుడాల రాజు, ప్రధాన కార్యదర్శిగా ఇప్పకాయల పవన్, కోశాధికారిగా కోయినేని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొంపల్లి శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా మేడబోయిన రాజు, సహాయ కోశాధికారిగా గుడ్ల రవి, కార్యవర్గ సభ్యులుగా వల్లూరి విజయ్, మాదాసునర్సింగరావు, బుట్టిమురళి ఎన్నికయ్యారు.

ముత్తిరెడ్డి వెంటే మేమంతా

- జనగాం ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డికి ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-మద్దూరు: జనగామ ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కి ఇవ్వాలని మూడోసారి లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని మద్దూరు, దూల్మిట్ట ఉమ్మడి మండలాల ఆధ్వర్యంలో సర్పంచులు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏకగ్రీవ తీర్మానం చేసి సీఎం కేసీఆర్ కు అందించేందుకు హైదరాబాద్ తరలి వెళ్లారు. మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మద్దూరు, దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం మాట్లాడుతూ ఉమ్మడి మద్దూరు, దూల్మిట్ట మండలాల ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన సొంత కొడుకుగా చూసుకొని వార్డు స్థాయిలో ఉన్న అతన్ని ఎంపీపీ స్థాయిలో నిలబెట్టి అనేక రకాలుగా ఎమ్మెల్యే ఆదుకున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తి తిన్న రేవు తలవకుండా జనగామ ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కి ఇవ్వకుండా పళ్ళ రాజేశ్వర్ రెడ్డికి ఇవ్వాలని పోవడం సిగ్గుచేటన్నారు. ఎంపీపీగా ఉండి అనేక రకాలుగా మద్దూరు మండలాన్ని దోచుకున్నాడన్నారు. దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని తన అనుచరులతో కోట్ల రూపాయలు దోచుకున్నాడని ఆరోపించారు. దోచుకున్న డబ్బంతా కక్కిస్తామని, గ్రామాలలో ఎంపీపీ కృష్ణారెడ్డి ఎలా తిరుగుతాడో చూస్తామన్నారు. అలాంటి వ్యక్తి మంత్రి హరీష్ రావు పేరు చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడని, బద్దిపడగ కృష్ణారెడ్డి నిజస్వరూపం తెలుసుకొని అతన్ని మంత్రి హరీష్ రావు దగ్గరికి రానివొద్దని కోరారు. 2009లో సీఎం కేసీఆర్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కి జనగామ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన నాటినుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అని వారన్నారు. అలాంటి వ్యక్తికి మూడోసారి టికెట్ ఇస్తే లక్ష మెజార్టీతో గెలిపిస్తామని మద్దూరు దూల్మిట్ట మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్, సర్పంచులు జనార్దన్ రెడ్డి,జీడి కంటి సుదర్శన్,ఊట్ల రవీందర్ రెడ్డి,సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడు, నాంపల్లి సవిత చంద్రశేఖర్,బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఓరుగంటి అంజయ్య,దోమ బాలమణి బాలకృష్ణ, జాటోత్ రేణుక కాల్ రామ్ , సుజాత శ్రీనివాస్,కో ఆప్షన్ నెంబర్ ఎండి జిలాని,బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు కర్ర అరుణ,కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు చెట్కూరి తిరుపతి,కాసర్ల కనకరాజు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్ పాల్గొన్నారు.

మహిళలు, బాలల చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ రాష్ట్ర న్యాయ సేవధికారి సంస్థ హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ సూచనలతో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి హనుమంతరావు గురువారం సంగారెడ్డి పట్టణంలోని సఖి వన్ స్టెప్ సెంటర్ లో మహిళా బాలల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ హనుమంతరావు మాట్లాడుతూ మహిళల యొక్క చట్టాలు గృహహింస, వరకట్న నిరోధిక చట్టం పోస్కో, కుటుంబ తగాదాలు, వివాహ తగాదాలు పై అవగాహన కల్పించారు. ఎవరైనా వారి హక్కులు భంగం కలిగిస్తే మీరు చూస్తూ కూర్చోరాదని వారి సంబంధిత శాఖకు తెలియజేయాలని సూచించారు. సఖి కేంద్రం యొక్క గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ నీలిమ, మంజుల, మహిళా వికాస్ కేంద్రం పర్యవేక్షకులు సుగుణమ్మ, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో దరఖాస్తు చేసుకున్న వారికి లర్నింగ్ లైసెన్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నియమ నిబంధనలు తెలియజేస్తూనే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణి మేళా వంటి మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి దగ్గర లైసెన్స్ ఉండాలనే లక్ష్యంతో సొంత ఖర్చుతో డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇకపై ప్రతి రోజు 500 లెర్నింగ్ లైసెన్స్ ధ్రువ పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లర్నింగ్ లైసెన్స్ పొందిన యువతీ యువకులు ఎమ్మెల్యే మాణిక్యరావుకు ధన్యవాదాలు తెలియజేశారు.



హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం











నవతెలంగాణ-కోహెడ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ సురేఖకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిస్థలం లేనివారికి ఇంటిస్థలంతో పాటు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటిస్థలం ఉన్నవారికి ఎలాంటి షరతులు లేకుండా గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలన్నారు. దళితులందరికి దళితబందు , గిరిజనులందరికి గిరిజనబందు, బిసిలందరికి బీసీబందు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, పోరెడ్డిపల్లి ఉపసర్పంచ్ మంద మధూకర్, మండల ప్రధానకార్యదర్శి జాలిగం రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాకాల రజినీకాంత్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్‌యాదవ్, ఉపాధ్యక్షులు బొమ్మగాని శివకుమార్‌గౌడ్, నాయకులు దాసరి వెంకటేష్, కంది సత్యనారాయణరెడ్డి, కక్కర్ల దామోదర్‌గౌడ్, దావా శేఖర్, సామల గిరిధర్, గూడూరు కుమారస్వామి, బొమ్మడవేని రాజు, వేముల రమేష్, రామంచ రాంచంద్రరెడ్డి, చిట్యాల లింగయ్య, గాజుల వేంకటేశ్వర్లు, ఎడమల రాజు, బింరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎదులాపురం రాజుచారి, మోడీ లక్ష్మయ్య, బండ సుమన్, ముంజ శివసాయి, ముంజ సాగర్, వంగర సంపత్‌రెడ్డి, గొట్టం తిరుపతిరెడ్డి, పొన్నాల సాగర్, రస్కాల రాములు, బీంరెడ్డి లక్ష్మారెడ్డి, చిగురు సంజీవరెడ్డి, పిల్లి ప్రకాష్, నాగు అజయ్, ఎడ్ల అజయ్, శాతబోయిన హరీష్, సింగిరాల కుమార్, గొంటి తిరుపతి, ఆకుల మహేష్, మెండే సంతోష్, మడ్డి పర్శరాములు, ఉప్పరపల్లి శ్రీనివాస్, జంగపల్లి బాబు, అట్ల మహేష్, అసాని నరేందర్, ఏసీరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎడమల రమణారెడ్డి, ముంజ అజయ్, గొర్ల వెంకటస్వామి, లింగంపల్లి వెంకటేష్, కొమిరె శివ, కొమిరె శ్రీశాంత్, రాజిరెడ్డి, జాలిగం శంకరయ్య, మద్దెల అజయ్, తదితరులున్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ అక్కన్నపేట మండల కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్కన పేట మండల కేంద్రంలో అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూములు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల రావు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బీజేపీ అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుధాకర్ ఉపాధ్యక్షులు, దాసరి కృష్ణ, మడక రవికుమార్, మోత్కుపల్లి ఉపసర్పంచ్, ఎరుకల లింగయ్య గౌడ్, మండల కార్యదర్శులు చెరుకు సంపత్, చోక్కం గణేష్, కాశ బోయిన సుమన్, ఎస్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సురేష్ రైనా, మండల కార్యవర్గ సభ్యులు రవికుమార్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మించిన రెండు పడక గదులను అర్హులకు అందజేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పోతరాజు కిషన్ డిమాండ్ చేశారు. మండలంలోని పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారికి అందజేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ సుజాతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదులను అందజేసి ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గడ్డమీద స్వామి, బొల్లం స్వామి ,జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రామస్వామి గౌడ్, ముబారస్ పూర్‌ఉప సర్పంచ్ కుమ్మరి స్వామి, నాయకులు బోటుక లక్ష్మణ్, అంతే అనిల్ రెడ్డి, శ్రీశైలం, భాను, రాజు, రమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక: సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి అన్నారు. గురువారం ఉమ్మడి కొండపాక మండలాధ్యక్షుడు మన్నెం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కుకునూరుపల్లి, కొండపాక మండలాల తహసీల్దార్‌లకు అర్హులైన పేద ప్రజలందరికీ వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని వినతితత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులను గుర్తించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే పథకాలను అందజేస్తున్నారని, నిజమైన అర్హులను అందడం లేదన్నారు. దళిత బందులో బీఆర్ఎస్ నాయకులు వారి ఇష్టం వచ్చిన వారికే ఎంపిక చేస్తూ అర్హులను విస్మరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొండపాక మండలం ఇంచార్జ్ కుడిక్యాల రాములు ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి వెంకటరామిరెడ్డి ,ఉమ్మడి కొండపాక మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌరారం కృష్ణ, ఉపాధ్యక్షులు నరేందర్, నీల సత్యం, కూరేళ్ల నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: బడుగు బలహీన వర్గాల వారికే గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కాశెట్టి పాండు పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి పెట్టిన గృహలక్ష్మి పథకంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. గృహ లక్ష్మీ పథకం ఇప్పిస్తామని బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి నాలుగు రోజుల సమయం ఇచ్చి పేద మధ్యతరగతి కుటుంబాలను అయోమయానికి గురి చేశారని వాపోయారు. అసలైన అర్హులను గుర్తించి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, పోతుగంటి రామదాసు, మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ సంజీవులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల రమేష్, మండల ఉపాధ్యక్షుడు అనుముల సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాదేవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామంలో త్రిపుర సుందరి మహాదేవ స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణమాసం పురస్కరించుకుని భక్తులు మహాదేవ స్వామికి అభిషేకం, అర్చన, జలాభిషేకం చేశారు.

నర్మెట కేజీబీవీలో పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట కేజీబీవీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినిలకు గురువారం ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంపీటీసీ తగిరెడ్డి దేశిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట కేజీబివి లో ఈ విద్య సంవత్సరంకు ఇంటర్ ఇంగ్లీష్ మీడియంలో బైపీసీ, ఎంపీసీ గ్రూపులకు ప్రభుత్వం అనుమతించిందని పేద కుటుంబాలకు చెందిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యా భోధన హాస్టల్ వసతితో పాటు పాఠ్య పుస్తకాలు, దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పద్మ ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



నవ తెలంగాణ -దుబ్బాక

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ సర్కార్ దేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి అన్నారు.గురువారం అక్బర్ పేట భూంపల్లి,మిరుదొడ్డి మండలాలకు చెందిన బూత్ కమిటీల శిక్షణ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి పాల్గొన్న వెంకట నరసింహారెడ్డి కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడారు.దుబ్బాక ఉప ఎన్నికల్లో అబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చి గెలిచిన ఇక్కడి ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.దుబ్బాక కాంగ్రెస్ లో చీలికలున్నాయని,ఎన్నికలప్పుడే వచ్చే వారివెంట ఎటువైపు పోవాలో తెలియక కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని ఎద్దేవా చేశారు.దేశంలో బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు.దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనే ప్రతి ఇంటికి కేసీఆర్ సర్కారు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని,సీఎం కేసీఆర్ పనితీరును ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-తొగుట

రైతు హితమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. రైతు బీమా ప్రవేశపెట్టి 5 ఏళ్ళు పూర్త యిన సందర్భంగా సీఎం కేసీఆర్ కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి,నాయకులు బిక్క నూరి శ్రీశైలం,అల్వాల రాజిరెడ్డి,మండల యువజన అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, కొల కనక య్య, రమేష్, బోయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలి

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకే అందించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎన్‌చారి డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన నిరుపేదలను డ్రా పద్ధతిలో ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్వో జయంత్ కు వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో 2 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కేవలం 38 వేల ఇల్లు మాత్రమే నిర్మించడం జరిగిందని ఎద్దేవా చేశారు.డబుల్ ఇండ్ల నిర్మాణం కోసం ఇచ్చిన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు వాడుకుందని విమర్శించారు.వెంటనే అర్హులను ఎంపిక చేసి డబుల్ ఇళ్లను అందజేయాలని డిమాండ్ చేశారు. బీజేపి సీనియర్ నాయకులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,సుంకోజి ప్రవీణ్,రవీందర్,బాచి,ఎల్లారెడ్డి,నవీన్,రవి,శ్రీకాంత్,పుట్ట వంశి,గాజుల భాస్కర్,కనకరాజు,నిహాల్ గౌడ్,నర్సింగరావు,పలువురు పాల్గొన్నారు.



కాంగ్రెస్ హయాంలోనే రైతు సంక్షేమం

నవతెలంగాణ ములుగు

కాంగ్రెస్ హయాంలోనే రైతులకు మేలు జరిగిందని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిందని, రూపాయికే కిలో బియ్యం, 108 అంబులెన్స్, ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి పెన్షన్ ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చాలా చేసిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఒకే ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి పెన్షన్ ఇచ్చామని ఇందిరమ్మ ఇల్లు కట్టించామని స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి ఇల్లు కట్టించామని భూమిలేని నిరుపేదలకు భూమి ఇచ్చామని రూపాయికే కిలో బియ్యం వంటి పథకాలు ఎన్నో చేశామని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూమి ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న భూమిని గుంజుకుంటుందని , ప్రభుత్వ బడులను పట్టించుకోని ప్రభుత్వం వైన్స్ లకు మాత్రం టెండర్లను ఆహ్వానిస్తుందని ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. బీజేపీ మతతత్వ పార్టీ అని ఆ పార్టీ వల్ల ఎవరికి ఉపయోగం లేదని మణిపూర్ లో అల్లర్లు జరుగుతున్న మోదీ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ బీజేపీ పార్టీల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా గెలిపించామని ఈసారి ముఖ్యమంత్రి గెలవకుండా రాత్రింబగళ్లు పనిచేసే ఆయనను ఓడిస్తామని గజ్వేల్ గడ్డమీద శబదం చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్ కర్ణాకర్ గౌడ్ రాజు యాదవ్ ములుగు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తొమ్మిదేళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జడ ఎక్కడ?

నవ తెలంగాణ -గజ్వేల్

తొమ్మిదిన్నర ఏండ్లుగా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఆశపెట్టడం తప్ప అమలు కావడం లేదని బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు బిజెపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రెండొవసారి ప్రభుత్వం వచ్చి నాలుగున్నర యేండ్లుగా కూడా ఏం పట్టించుకోవడం లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూములు, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, దళిత, బీసీ బంధులు అమలుకు నోచుకోవడం లేదన్నారు. వెంటనే అమలుచేయాలి గజ్వేల్ స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హామీలు ఇవ్వడం తప్ప ఏ ఒక్క హామీ జరగడం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకుంటే ఈ బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నియోజకవర్గంలో తిరుగనివ్వరని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ, బిజెపి రాష్ట్ర నాయకులు గురువా రెడ్డి, బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, బిజెపి గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు మధుసూదన్, అశోక్ గౌడ్, బిజెపి కో కన్వీనర్లు సురేష్ మహేష్ బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, కిసాన్ మూర్చా జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, బిజెపి గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు మైస విజయ్ బిజెపి, బీజేవైఎం నాయకులు మార్కంటి ఏగొండ, ప్రభాకర్, ఆర్కే యాదవ్, మంద వెంకట్, మహేష్ చారి, ఢిల్లీ నవీన్, పంజ బాలయ్య, గడ్డమీద ప్రశాంత్, ఈప్ప స్వామి, రోహిత్ బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ కళాశాలలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ కళాశాల, మోడల్ పాఠశాలలో కమిటీలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరు ఇప్పటికైనా మార్చుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం వైన్స్ లపై దృష్టి పెట్టి విద్యార్థుల పై పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటం ఆడుతున్నాయని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు వారి వైఖరిని మార్చుకోని విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల సాధనకోసం కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఓటు హక్కు లేదని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఓటు హక్కు వున్నా వారికే ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వాలను గద్దె దింపేస్తామని హెచ్చరించారు. లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు ఆత్మకూరి హరికృష్ణ,మద్దూర్ మండల అధ్యక్షులు వెల్డీ సాయికుమార్ రెడ్డి, శవాళ్ళ సంతోష్, సాయితేజ,భాస్కర్ , శ్రీధర్, సందీప్, అరుణ్, జశ్వంత్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ద్వంద వైఖరి వీడి అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు పార్టీ పిలుపుమేరకు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులకు, వారి కుటుంబాలకే ఎక్కువ అందుతున్నాయే తప్ప అర్హులైన పేదలకు అందించడం లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ , మంత్రి హరీష్ రావు నిరుపేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ హామీని అమలు పరచకుండా అలసత్వం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు మంజూరు చేయాలని, కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యాసాగర్, ఉపేందర్ రావు, కోడూరి నరేష్, పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉడుత మల్లేశం, శివకుమార్ , నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరశురాములు, గోనె మార్కండేయులు, రమేష్ గౌడ్, కనకరాజు, అరుణ రెడ్డి, పద్మ సుగుణ, లత తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నర్సాపూర్
శివంపేట మండల పరిధిలోని బిజిలిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు కాలుకు ఇన్ఫెక్షన్ అయి హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా గురువారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజిలిపూర్ వార్డు మెంబర్ మహేష్,, నాయకులు ప్రణీత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నూతన ఎస్ఐకు సన్మానం



నవతెలంగాణ-నార్సింగి
స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చిన నూతన ఎస్.ఐ అహ్మద్ మోహి ఉద్దీన్‌ను పెద్ద తాండా పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్, సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్‌లు శాలువాతో సన్మానించారు.

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ-దౌల్తాబాద్
సాక్షి జర్నలిస్టు (మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు) గొల్లపల్లి నగేష్ తండ్రి గొల్లపల్లి లింగయ్య గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మరణించిన విషయం తెలిసిందే. కాగా బాధిత కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ దుబ్బాక సాక్షి ఇంచార్జి తిరుపతి రెడ్డితోపాటు పలువురు పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గాజులపల్లి సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్, దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగాల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక : గజ్వేల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుకునూరు పల్లిలో పేద మహిళలకు గురువారం కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ప్రయోజకురాలు అయితే ఆ కుటుంబ జీవన విధానం ఆర్థికపరంగా మంచిగా ఉంటుందన్నారు. ఇతరులకు చేసే సహాయం చిన్నదే కావొచ్చు ఫలితం పెద్దదిగా ఉండవచ్చన్నారు. గజ్వేల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాబు గౌడ్,, అట్రాక్టివ్ చైర్మన్ చంటి, క్లబ్ కార్యదర్శి నరసింహ రెడ్డి, సభ్యులు లింగా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అనిత, సోఫియా, లత గ్రామ మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వద్ద నిరాహార దీక్షకు దిగిన దళితులు



నవతెలంగాణ-జగదేవపూర్
దళిత బందు కోసం దళితులు గ్రామపంచాయతీ వద్ద నిరాహార దీక్షకు దిగిన సంఘటన జగదేవపూర్ మండలం పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలో మొత్తం 60 దళిత కుటుంబాలు ఉన్నాయి. అందులో భాగంగా ఐదు యూనిట్లు దళిత బంధు మంజూరైనట్లు తెలిపారు. దళితులకు తెలియకుండానే నిజమైన లబ్ధిదారులకు కాకుండా కొంతమంది రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరించే వారికి దళిత బంద్ యూనిట్లు అందిస్తున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక సర్పంచ్ తన అనుచరులకు దళిత యూనిట్లు అందించడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి అందరు అనుకూలమేనని తెలిపారు. మేము అందరం కూడా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలమే అని తెలిపారు. ఇందులో ఎవరు వ్యతిరేక పార్టీ వారు ఉన్నారో తెలుపాలి అన్నారు. గ్రామంలోని దళితులమందరం కూడా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మేనని గతంలో కేసీఆర్ విజయానికి అహర్నిశలు కృషి చేశామని తెలిపారు. అలాంటి సమయంలో నిజమైన లబ్ధిదారులను ఎన్నిక చేసి అందించాల్సింది పోయి ఇష్టారీతిన ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నిజానికి నిరుపేదలైన వారికి ఇస్తే ప్రతి ఒక్కరు సంతోషిస్తారని అన్నారు. ఎకరాల కొద్దీ భూములు ఉన్నవారికి దళితబంధు ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. కలసి మెలసి ఉన్న దళిత మధ్య స్థానిక నాయకులు చిచ్చు పెట్టారని స్వార్థ రాజకీయాలు మానుకోవాలన్నారు. తమ స్వార్థం కోసం దళితులను వాడుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఎవ్వరికీ తెలియకుండా ఎన్నిక చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కమిషన్లకు ఆశపడి దళిత బంధం అనుచరులకు ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి నాయకులు, అధికారులు కలగజేసుకొని నిజమైన లబ్ధిదారులకు దళిత బంధు అందించాలని లేకుంటే ఎంతటి ఉద్యమాలకైనా సిద్ధమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, యాదగిరి, మల్లేష్, ప్రశాంత్, రాజు, నాగరాజు, మల్లయ్య, నరసయ్య , బాలయ్య, పద్మ, చింటూ, లక్ష్మి ,కిష్టవ, నాగమణి, భాగ్య ,యాదమ్మ, బాలయ్య ,ఎల్లయ్య, గౌరీ, రవి, సురేందర్ ,చంద్రయ్య, ముత్తయ్య ,భాస్కర్, పోషవ్వ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరైనది కాదు



నవతెలంగాణ-కొండపాక
సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వంతో చెప్పడానికి వెళ్ళిన వారిని అరెస్టు చేయడం సరైనది కాదని రాష్ట్ర జేఏసీ నాయకులు సురేందర్, జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అన్నారు. జెఏసి ఆధ్వర్యంలో బుధవారం చలో ఎస్ పి డి విద్యాశాఖ కార్యక్రమానికి వెళ్లిన వారిని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా గురువారం మండల వనరుల కేంద్రం కేజీబీవీల వద్ద సంఘం అధ్యక్షులు అనిత, కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో గత 15సంవత్సరాల నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నామని తెలిపారు. క్రమబద్ధీకణ, మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనంతో కూడిన మెటర్నిటి సెలవులు ఇవ్వాలని, చనిపోయిన ఉద్యోగుల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని కోరారు. మా బాధలు చెప్పడానికి ప్రభుత్వం దగ్గరికి వెళ్తే అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ గౌతమి , సమగ్ర శిక్ష ఉద్యోగులు, నవిత, సావిత్రి, స్వప్న, మాలతీ, మంజూల, కంప్యూటర్ టీచర్ స్వప్న, క్రాఫ్ట్ టీచర్ మమతలు పాల్గొన్నారు.

దొంగతనం నెపంతో చిత్రహింసలకు గురిచేయడం నేరమే.!

బీఎస్పీ గజ్వేల్ నాయకులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
దొంగతనం నేపంతో పద్మశాలి అమ్మాయిని చిత్రహింసలకు గురి చేయడం ముమ్మాటికి నేరమేనని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు గజ్వేల్ ఇంచార్జి కెతోజి వినోద్ అన్నారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మైనర్ బాలిక రేగొండ సంగీతపై దొంగతనం మోపడం సరికాదన్నారు. అభం శుభం తెలియని మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన పెత్తందారులు ఆధిపత్య వర్గాల వారు మధుకర్ రావు, ప్రభాకర్ రావు, అతని అనుచరులు కలిసి అమ్మాయి మీద దొంగతనం చేసిందని హింసించారన్నారు. అమ్మాయిని తాళ్లతో చెట్టుకు కట్టేసి, కళ్ళలో కారం చల్లి చిత్రహింసలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆ అమ్మాయిపై నిందలు మోపిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దొంగతనం చేశారని తెలిస్తే సంబందిత శాఖ అప్పగించకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కొండనోళ్ళ నరేష్ , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కానుగుల రమణాకర్ ,కార్యదర్శి కోట మహేందర్ , ఈసీ మెంబెర్ ఆశని కనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన టాస్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట స్వామి



నవతెలంగాణ-తొగుట
నిరక్షరాస్యులు, మధ్యలో బడి మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తుకు మంచి విద్యను అభ్యసించి అవకాశం ఉందని టాస్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట స్వామి తెలిపారు. గురువారం వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులు, మధ్యలో బడి మానేసిన వారు చదువుకునే అవకాశం ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తుకు బంగారు బాట వేసు కోవడాని చక్కటి అవకాశం ఉందన్నారు. పదవతరగతి, ఇంటర్ అడ్మిషన్ లకు వెంకట్రావుపేట ప్రధానోపాధ్యాయులు సందర్శించాలని కోరారు. అడ్మిషన్లపై ఈ నెల 31 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. వివరాల కోసం 9441302994, 9949173317 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.మధు అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పూస శ్రీనివాస్, సిహెచ్ నరసింహారావు, ఏకే. శ్రీనివాస్ చారి, వై.నారాయణ, ఏ.బాలరాజు, పి.కరుణాకర్, ఎం.రమేశ్, కే.సంపత్, ఆర్.రమేశ్, టి శివ కుమార్, కే.మహేష్, ఎస్.పృథ్వి ధర రావు, పి.నర సింహులు తదితరులు పాల్గొన్నారు .

సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
గజ్వేల్‌లో లైసెన్స్డ్ సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లైసెన్స్డ్ సివిల్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఆర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎస్ బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా బి రాజశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణాలు చేపట్టే వారికి అండగా ఉంటామన్నారు. నిర్మాణాలు దృఢంగా ఉండాలంటే లైసెన్స్డ్ సివిల్ ఇంజనీర్స్ ప్లాన్స్, సూచనలు తీసుకోవాలన్నారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం కోసం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, సుమంత్, సురేష్, శ్రీకాంత్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

చెట్లు మానవాళికి జీవనాధారం



నవ తెలంగాణ- దౌల్తాబాద్
చెట్లు మానవాళికి జీవాధారం అని సర్పంచ్ సుగుణ యాదగిరి అన్నారు. మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను ప్రజలకు ఉచితంగా అందజేయడం జరిగిందని ఆమె అన్నారు .మొక్కలు మానవాళికి జీవనాధారం కల్పిస్తాయన్నారు. ప్రతి వ్యక్తి ఐదు రకాల మొక్కలను నాటి పరిణామారణాన్ని కాపాడవలసిన అవసరం ఎంతగానో ఉన్నదని ఆమె తెలిపారు. రాబోయే తరాలకు మనం నాటిన మొక్కలు ఫలాలను అందిస్తాయని ఆమె గుర్తు చేశారు. అదే మాదిరిగా మొక్కలు కార్బన్డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను మనకు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సురేష్, యాదవ్వ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మిషన్ భగీరథ కార్మికులకు 5 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, వారం రోజుల్లో జీతాలు ఇవ్వకుంటే నీటి సరఫరా బంద్ చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ఉన్నారు. మిషన్ భగీరథ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం మిషన్ భగీరథ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ మిషన్ భగీరథ జీకేఆర్ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు 5 నెలల నుండి వేతనాలందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీకేఆర్ సంస్థ తక్కువ వేతనం చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతోందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహకారదర్శి విద్యాసాగర్, కార్మికులు రాములు, కృష్ణ, సురేష్, గోపాల్ రెడ్డి, హరికృష్ణ, ఎస్. రాములు, శ్రీనివాస్, వీరారెడ్డి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన ప్రారంభం



నవతెలంగాణ-వట్ పల్లి

మండలంలో గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన అధికారులు గురువారం ప్రారంభించారు. ఎంపీఓ, ఎంపీడీవో, తహసీల్దార్ అధ్యక్షతన మూడు బృందాలుగా ఏర్పడి ఒక్కొక్క టీం ఏడు గ్రామపంచాయతీల చొప్పున విభజన చేపట్టి ఏడు గ్రామ పంచాయతీలకు ఒక్కొక్కరు గృహ లక్ష్మీ దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఈ నెల 19 తేదీ సాయంత్రం వరకు పరిశీలన పూర్తి అవుతుందన్నారు. మండలంలో మొత్తము 900 పేజీలకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దుద్యాలలో 24 మంది గృహలక్ష్మి కి దరఖాస్తులు చేసుకోగా 22 దరఖాస్తులను పరిశీలించినట్లు ఎం పి ఓ యూసుఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేరువేరుగా తాసిల్దార్ శ్రీనివాసరావు. ఎంపీడీవో జగదీశ్వర్. ఎంపీ ఓ యూసుబ్. ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని బీఆర్ఎస్ సీనియర్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ'లో నూతనంగా నిర్మిస్తున్న బసవలింగేశ్వర ఆలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామి'కి లింగాయత్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ పరిధిలో ఆలయాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఆలయాల పునరుద్ధరణకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజ్ గోపాల్ మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు), భాస్కర్ (మాజీ వార్డ్ మెంబర్), లింగయ్య స్వామి, పెంటారెడ్డి, సతయ్య, ఈశ్వరయ్య , గోవింద్, కుర్మయ్య, మధు, భూమన్న , చంద్రశేఖర్, గురుషాంతప్ప, మహేష్, రాజు , మన్నెం, లింగాయత్ సంఘం సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్య ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణాలకు శంకుస్థాపన





నవతెలంగాణ - గుమ్మడిదల

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలను వెంటనే నిర్మించుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులకు సూచించారు. మండల పరిధిలోని అన్నారం, దోమడుగు, గుమ్మడిదల, అనంతారం, గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో పీహెచ్సీ లతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. నిరుపేద ప్రజలు అనారోగ్యానికి గురైతే ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి లక్షల రూపాయలు నష్టపోకుండా ఉండేందుకే ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రతి సబ్ సెంటర్లో ఒక వైద్యుడు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 55 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల రేటు 90 శాతానికి పెరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. పటాన్చెరువు లో 200 కోట్ల తో అత్యాధునిక వసతులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించామని నియోజకవర్గ ప్రజలంతా ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అన్నారం ప్రకృతి నివాస్ కాలనీ గేటు సమీపంలో నూతనంగా చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడంతో వెంటనే స్పందించి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. విగ్రహాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ గంగాభవాని, మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్, సర్పంచులు అభిశెట్టి రాజశేఖర్, చిమ్ముల నరసింహారెడ్డి, చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, ఇన్చార్జి సర్పంచ్ మేడిపల్లి మురళి, గడ్డం హనుమంత్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్లు మద్ది స్వరూప రామిరెడ్డి, డాకూరి మొగులయ్య, పెరుగు స్వరూప లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, ఆలేటి రుక్మారెడ్డి, దర్గా బిక్షపతి, తుపాకుల రాజు, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, నరహరి, సంఘం శేఖర్ గౌడ్, దేశపోయిన లక్ష్మణ్, దర్గా శ్రీనివాస్, బాలకృష్ణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జి సుదర్శన్, విష్ణువర్ధన్ చారి, రాములు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-హత్నూర

టీఎస్ఆర్టీసీ అందిస్తున్న సేవలపై గురువారం మండలంలోని దౌల్తాబాద్లో ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వీబీవో కొండాగౌడ్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసి ప్రయాణికులకు సురక్షితమైన రవాణా సౌకర్యం అందించడంతోపాటు పలురకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా వికలాంగులకు సబ్సిడి బస్పస్లు, శుభకార్యాలకు రాయితీపై అద్దెబస్సుల సౌకర్యం, విద్యార్థులకు సబ్సిడి బస్పస్లు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా టీ9-30 ద్వారా ఉదయం 9నుండి రాత్రి వరకు 60కిలోమీటర్ల ప్రయాణానికి రూ.50, టీ9-80 ద్వారా ఉదయం 9 నుండి రాత్రి 9వరకు 120కిలోమీటర్ల దూరానికి రూ.100 చెల్లించి బస్సుల్లో ప్రయాణించవచ్చని సూచించారు. అదేవిధంగా విహారయాత్రలకు ప్రత్యేక ప్యాకేజీల ద్వారా అద్దెబస్సులను పంపించడం జరుగుతుందన్నారు. ప్రజలు టీఎస్ఆర్టీసి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశంతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తు చేసుకోండి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డ్రైవింగ్ లైసెన్సులు లేని అర్హులైన వారికి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్'లు అందించనున్నారు. ఇందుకోసం అర్హులైన వారు రెండు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ జిరాక్స్/పాన్ కార్డు జిరాక్స్'లను అందించాలని బి.ఆర్.ఎస్ పార్టీ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

- 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ-జహీరాబాద్

గత 20 సంవత్సరాలుగా అన్నీ తామై సేవలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకు గుర్తించకపోవడం బాధాకరమైన విషయమని యూరోపియన్ కాంట్రాక్టు ఏఎన్ఎం అర్బన్ హెల్త్ సెంటర్ల ఏఎన్ఎంలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 15 నుంచి జిల్లా వ్యాప్తంగా నర్సులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె ప్రారంభించారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెబాట పట్టారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, యూరోపియన్ ఏఎన్ఎంలు, హెచ్ ఆర్డి ఏఎన్ఎంలు,ఆర్ సి హెచ్ ఏఎన్ఎంలు, ఇతర అన్ని స్కీంలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండా, సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా, ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండా నిర్లక్ష్యానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో యూరోపియన్, అర్బన్ హెల్త్ సెంటర్లలో సుమారు 50 మంది ఏఎన్ఎంలు సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ సంగారెడ్డి పటాన్చెరు మున్సిపాలిటీలలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లలో 25 మందికి పైగా నర్సులు గత 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఏఎన్ఎంలు సమ్మె కొనసాగించారు.

చాలీచాలని జీతం: కరుణ

తాను 2003 సంవత్సరం నుండి యూరోపియన్ కాంట్రాక్ట్ పద్ధతిలో డీఎస్సీ పరీక్ష రాసి ఉద్యోగంలో చేరాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రజల వద్దకు చేర్చేందుకు కృషి చేస్తున్నా. తమ శ్రమను గుర్తించి తక్షణమే రెగ్యులర్ చేయాలి.

రెగ్యులర్ చేయాలి: అనిత

యూరోపియన్ కాంట్రాక్టు పద్ధతిలో 2009 నుంచి పలురకాల పనులను నిర్వహిస్తున్నా. ఎంతోమందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నా తమపై కనికరించడం లేదు. తక్షణమే రెగ్యులర్ చేసి పే స్కేల్ ఇవ్వాలి.

గడపగడపకు..: లక్ష్మి

పట్టణ ప్రాంతాల్లో రోజుకో రకమైన నూతన పథకాలను ప్రవేశపెడితే గల్లీగల్లీ తిరిగి సంక్షేమ పథకాలను ఆరోగ్య సూచనలను తెలియజేస్తున్నా. తమకు తక్షణమే రెగ్యులర్ చేయాలి.

సమస్యలను పరిష్కరించాలి: సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్

ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. ప్రభుత్వం వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలి. ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తాం. సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం.

బీసీబంధులో వివక్ష ఎందుకు?

- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్



నవతెలంగాణ - పటాన్ చెరు

బీసీలకు ఇచ్చే లక్షలో కూడా వివక్ష ఎందుకని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. బీసీలకు ఇస్తున్న లక్ష రూపాయల్లో వివక్ష చూపుతున్నారంటు పటాన్ చెరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బీసీ బంధు ఇస్తామంటూ బీసీ లపై వివక్ష ఎందుకు చూపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని పేదలకు ఆశ చూపి కేవలం 3 రోజుల గడువు ఇచ్చారని మండిపడ్డారు. దరఖాస్తు కొరకు సంబంధిత సర్టిఫికెట్లను ఇవ్వడానికి నేలలు గుడుస్తున్నాయని మరీ ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో ఏలేవారే సెలవు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో చిన్న చిన్న కరెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికీ నేలలు గడుస్తున్న సమస్య పరిష్కారం కాకపోవడం దారుణం అన్నారు. బీసీ బందు అర్హులైన బీసీ లోని అన్ని వర్గాలకు చెందిన వారికి అందించాలని ఇచ్చే లక్ష రూపాయలు కూడా షరతులు లేకుండా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.డబుల్ బెడ్ రూంలు ఇస్తామంటూ బీఆర్ఎస్ నాయకులు అనుచరులు దరఖాస్తులు సేకరించి ఆశ చూపించి వారిని మోసం చేయడం సరికాదన్నారు.కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పేదరికానికి కూడా కులం ఉంటుందని పేదల పట్ల అవహేళనగా మాట్లాడటం వివక్ష చూపడం కేసీఆర్ కే సొంతం అని విమర్శించారు.ఇప్పటికైనా బీసీ బందు బీసీల లోని అన్ని వర్గాల పేదలకు వివక్ష లేకుండా కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సుజాత, పటాన్ చెరు మండల అధ్యక్షుడు కావళి వీరేశం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బిజెవైయం పటాన్ చేరు అసెంబ్లీ కన్వీనర్ రాజ్ గోపాల్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యస్.ఆర్.కే యువసేన సభ్యులు శకిల్, దుర్గా సాయి,నవీన్, నరేశ్, రఘు రాం, పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



తెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణం ఎన్జీవోస్ కాలనీకి చెందిన పల్లె శేఖర్ అనారోగ్యానికి గురి అయ్యి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్య ఖర్చుల వల్ల ఆర్థికంగా ఇబ్బంది అయ్యిందని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయమందించాలని కుటుంబ సభ్యులు స్థానిక టిఆర్ఎస్ నాయకులు నామ రవి కిరణ్ ను సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధి రూ.60 వేలు మంజూరు చేయించి చెక్కును కుటుంబ సభ్యులకు నామా రవి కిరణ్ అందజేశారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ వార్డ్ నాయకులు మజ్జిగ విశ్వేశ్వర్, హరీష్ యాదవ్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి మండల కమిటీ ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాల సందర్భంగా అమరవీరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని గురువారం సన్ రైజ్ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్. సన్ రైజ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ స్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతిని పురస్కరించుకొని రక్తదానం చేయడం అభినందనీయమని అని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంలో, నిరంతరం కల్లు గీత వృత్తి రక్షణ కోసం పోరాడుతూ కార్మికుల శ్రేయస్సుకోసం పాటుపడుతున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులను వారు అభినందించారు. శుక్రవారం జరిగే సర్దార్ సర్వాయి పాపన్నజయంతి సందర్భంగా సంగారెడ్డిలో ఉదయం తొమ్మిదిగంటలకు ఐబీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. కలెక్టరేట్లో జయంతి సభలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, గౌడ సోదరులు బహుజన నాయకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, సన్ రైజ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు కే. శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రతాప్ గౌడ్, రవి గౌడ్, రామా గౌడ్, నాయకులు అనిల్ గౌడ్, హరీష్ గౌడ్, రాజు గౌడ్, రాజారాం గౌడ్ అనంతరం గౌడ్, అఖిల్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

వీర సైనికులకు ఘన సన్మానం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆజాదీకా అమృత్ మహోత్సవ కేంద్ర ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నా మట్టి నా దేశం అనే కార్యక్రమం పేరుతో ఆగస్టు 15 నుండి వారోత్సవాలు సందర్భంగా గురువారం భారత సైనికులకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం సన్మానం చేస్తోంది. నా మట్టి నా దేశం కార్యక్రమ కోఆర్డినేటర్ గొల్ల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే వీర సైనికులకు శాలువాతో సత్కరించి జ్ఞాపకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేశ్ పాండే మాట్లాడుతూ భారతమాత సేవలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఎండనక వాననక చలిని సైతం లెక్కచేయకుండా బుల్లెట్ వర్షానికి ఎదురు నిలబడుకొని దేశ ప్రజలను నిరంతరం కంటి రెప్పల కాపాడుతున్నారని కొనియాడారు, వీర సైనికులు చేస్తున్న త్యాగాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారిని దేశ ప్రజలు సన్మానం ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ పశ్చిమ బెంగాల్ లో మాత్రం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు వివిధ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం ఘనంగా సన్మానించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, కసిని వాసు, దోమల విజయ్ కుమార్, మందుల నాగరాజ్, ప్రశాంత్, శ్రీకాంత్, సైనికులు లక్ష్మీనారాయణ, నరసింహులు, లక్ష్మయ్య, కిషన్, ఎండి సాహెబ్, బిక్షపతి, పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్‌బాటిళ్ల పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని మల్లారెడ్డి పేట ప్రాథమిక పాఠశాలకు ఎమ్మెస్ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ సుల్తాన్ విద్యార్థులకు ప్లేట్లు, నీటి సీసాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ దాత డాక్టర్ మహమ్మద్ సుల్తాన్ , ఉప సర్పంచ్ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.


సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు



నవతెలంగాణ-జహీరాబాద్

తమ వార్డులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.60 లక్షల కేటాయించడం హర్షించదగ్గ విషయమని వార్డు మాజీ కౌన్సిలర్ రాములు నేత అన్నారు. గురువారం జహీరాబాద్ మున్సిపాలిటీ 11వ నంబరు వార్డులో 60 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం వార్డు ప్రజలతో కలిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడానికి నారాయణఖేడ్ వచ్చినప్పుడు జహీరాబాద్ శాసనసభ్యులు కే మాణిక్ రావు , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ , సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి టి హరీష్ రావు జహీరాబాద్ పట్టణ అభివృద్ధి కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారికి నిధులు కోరగా వీరి కోరికను మన్నించి వెంటనే 50 కోట్ల రూపాయలు జహీరాబాద్ పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు. ఆ నిధులనులోనుండి 11వ వార్డు లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై. తులసి దాస్ గుప్తా , జీ. విజయకుమార్, వెంకట్ సాగర్ ,వార్డ్ ప్రముఖులు ఎస్. అంజయ్య, మారుతి రావు ,ఎం. లక్ష్మయ్య రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా చర్యలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఖలీల్పూర్ గ్రామపంచాయతీలో గల్లీలలో పారిశుద్ధ్యం కార్మికులు చర్యలు చేపట్టారు. గురువారం గల్లీల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. సర్పంచ్ ఉప్పరి జగదాంబ మానయ్య, పంచాయతీ కార్యదర్శి శిల్ప పర్యవేక్షించారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందజేయాలని కోరుతూ సంగారెడ్డి బీజేపీ పట్టణ అధ్యక్షులు ప్రసాది రవి శంకర్ అధ్వర్యంలో సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయింది అని అన్నారు. పేద ప్రజలకు చేరాల్సిన ఏ పథకం కూడా నిజమైన లబ్ధిదారులకు కాకుండా వారి పార్టీ కార్యకర్తలకు అందిస్తూ ప్రజలను మోసంచేస్తున్నరని విమర్శించారు. డబుల్ బెడ్రూంల విషయంలో కానీ,దళిత బందులోకని ఇలా ప్రభుత్వ పథకాలు అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పుతిగా వైఫల్యం చెందిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి నా ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ నాయికోటి రమేష్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు అశ్వంత్, ఎస్సీ మోర్చ కోషాధికారి బుచప్ప,పట్టణ ప్రధాన కార్యదర్శి విక్రమ్ శంకర్,పట్టణ నాయకులు నాగారం సంతోష్,పోలీస్ శేకర్,గురునాథ్, సిహెచ్ వినోద్,చంద్రశేఖర్ గౌడ్,అవన్ కృష్ణ,మహేష్,కిరణ్ రైపల్లీ,ఆదిత్య పాల్గొన్నారు.

రుణమాఫీ వివరాలు బ్యాంకు వద్ద నోటీసు బోర్డు పెట్టాలి

- అంబేద్కర్ పులే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీం

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ప్రకటన చేసింది తప్ప రుణమాఫీ ఎవరికి అవుతుంది. ఎవరికి మాఫీ కావడం లేదు? అర్థం కాక రైతులు ఆందోళన చెందుతున్నారని అంబేద్కర్ పులే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని, గత ఎన్నికల్లో రైతులకు మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుడే రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులో రైతుల అప్పులు వడ్డీకి వడ్డీ పెరిగి తీసుకున్నప్పుడు రెండింతలు అయిందన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంమే అన్నారు. ప్రభుత్వమే రుణమాఫీ ప్రకటన చెయకుంటే రైతులు ఎప్పటికప్పుడు వడ్డీ కట్టుకునే వాళ్ళు అప్పు భారం తగ్గేది అన్నారు. నిండ మోసపోయారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రుణమాఫీ ఏ రైతుకు ఎంత మాఫీ చేస్తున్నారు వడ్డీ ఎంత అయింది అని రైతులకు పూర్తి వివరాలు బ్యాంకుల వద్ద నోటీసు బోర్డులో పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, చాలామంది రైతులు అప్పులు ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల వడ్డీకి వడ్డీ పెరిగి లక్ష మించిపోయాయి అన్నారు. ప్రభుత్వం మాత్రం లక్ష మాఫీ ప్రకటన చేయడం సరైన పద్ధతి కాదు పూర్తిస్థాయిలో వడ్డీతో సహా రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేసి రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్కు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు ఇ భీమసేన పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని భోజ్యానాయక్ తండా, సిర్గాపూర్ మండలంలోని కిషన్ నాయక్ తండా పాఠశాలలను గురువారం ఎంఈవో శంకర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల చదువుపై పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఎన్ఆర్ఈజియస్ పనులను పరిశీలించారు.

రుణమాఫీ చేయడం సంతోషకరం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఆయా బ్యాంకులలో రైతుల తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అన్నదాతలకు రుణాలు మాఫీ చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు హద్నూర్ సొసైటీ డైరెక్టర్ మాతంశెట్టి ప్రవీణ్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఆయా బ్యాంకులలో 99,999 రూపాయలను జమ చేసిందన్నారు.

మంత్రులకు ధన్యవాదాలు

నవతెలంగాణ జహీరాబాద్

చెరుకు రైతుల బకాయా డబ్బులను రైతుల ఖాతాల్లో వేయించినందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వర్షన్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం జహీరాబాద్ చక్కెర కర్మాగారానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై స్థానిక జిల్లా ఇన్చార్జి మంత్రి తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో కర్మ గార యాజమాన్యంతో జరిగిన చర్చల సందర్భంగా కర్మ గార యాజమాన్యం నేడు బకాయిల విడుదల ప్రారంభించింది. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరపున, కర్మాగార కార్మికుల తరపున, జహీరాబాద్ రైతుల తరపున యావత్తు జహీరాబాద్ ప్రజలందరి తరపున గౌరవ మంత్రివర్యులు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

త్వరలో మంత్రికి ధన్యవాద సభ

ట్రబుల్ షుటర్ గా పేరొందిన మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు త్వరలో బాగా రెడ్డి స్టేడియంలో ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామన్నారు. చక్కెర కర్మాగార యాజమాన్యంలో వాటా పొందిన నాయకుడు కీజర్ యాపై కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సీజన్లో చక్కెర కర్మాగారం క్రషింగ్ ఏర్పాటుకు ప్రయత్నం చేసినందున కార్మికులందరూ యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

ముస్లిం మైనార్టీ భవనం కోసం వినతి



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలో ముస్లిం భవనం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం డిప్యూటీ తహసీల్దార్ జుబేర్‌కు మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో వినితిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సదర్, గౌసోద్దిన్, మతపెద్దలు రాజమహ్మద్, జావిద్, యుసుబ్, ఖలీల్, రజక్, యునుస్, ఫహిమ్, గని పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వట్ పల్లి

మండలంలోని పోతుల బొగుడలోని ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకానికి ప్రభుత్వ అనుమతితో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మల్లిక తెలిపారు. బోటనీ. జువాలజీ. ఎకనామికల్. సబ్జెక్టులలో పీజీ బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు ఆసక్తి కలిగి ఉన్నట్లయితే ఈనెల 24వ తేదీన ఉదయం 10:30 గంటలకు మోడల్ పాఠశాల యందు జరుగు ఇంటర్వ్యూకు డెమోతో హాజరు కాగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.